


# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

RNI NO:TELTEL/ 2023/89546



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 454 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 23 జూన్ 2025 | వెల : 4/-


## ఇందిరమ్మ ఇళ్ల పథకం

# ముందుకు సాగేనా?




- సిండికేట్‌గా మారుతున్న మేస్త్రీలు, వ్యాపారులు..
- పేదవాడికి సొంతింటి కలను నెరవేర్చాలని ఓ మంచి ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం
- ఇల్లు కట్టేందుకు రూ.3 లక్షల నుంచి రూ.3.80 లక్షల వరకు డిమాండ్ చేస్తున్నట్లుగా సమాచారం
- వాస్తవానికి రూ.2 లక్షల నుంచి రూ.2.50 లక్షల వరకు మేస్త్రీల కూలి అవుతుందని పలువురు చెబుతున్నారు
- కానీ మేస్త్రిలంతా సిండికేట్ అవుతూ ఎక్కువ మొత్తంలో అడుగుతున్నట్లుగా పలువు లబ్ధిదారులు చెబుతున్నారు.

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఐదు లక్షల ఇందిరమ్మ ఇండ్ల పథకం పేదోడికి కలగానే మిగులుతుంది. పేదవాడికి సొంతింటి కలను నెరవేర్చాలని ఓ మంచి ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే పలువురు లబ్ధిదారులను గుర్తించి మంజూరు పత్రాలను అందజేశారు. ఇందులో పలువురు ముగ్గు కూడా పోశారు. కానీ ఇక్కడే సమస్య మొదలైంది ఇల్లు కట్టేందుకు వస్తున్న మేస్త్రీలు సిండికేట్‌గా మారడంతో ఒక ఇందిరమ్మ ఇల్లు కట్టేందుకు రూ.3 లక్షల నుంచి రూ.3.80 లక్షల వరకు డిమాండ్ చేస్తున్నట్లుగా సమాచారం. వాస్తవానికి రూ.2 లక్షల నుంచి రూ.2.50 లక్షల వరకు మేస్త్రీల కూలి అవుతుందని పలువురు చెబుతున్నారు. కానీ మేస్త్రిలంతా సిండికేట్ అవుతూ ఎక్కువ మొత్తంలో అడుగుతున్నట్లుగా పలువు లబ్ధిదారులు చెబుతున్నారు. ఇదే అదునుగా సీకు, సిమెంట్ వ్యాపారులు కూడా సిండికేట్ అయ్యే దిశగా చర్చలు జరుగుతున్నట్లుగా విశ్వసనీయ సమాచారం. ఇలా అయితే ప్రభుత్వం ఇచ్చేది మేస్త్రీలకే సరిపోతుందని పేదవాడు అదనపు మొత్తాన్ని భరించే పరిస్థితి ఉండదు. దీంతో ఇప్పటికే పలువురు ముగ్గు పోసినప్పటికీ పనులు మాత్రం ప్రారంభం కావడం లేదు. ఇలా అయితే డబ్బులు ఉన్నవారు తప్ప పేదలు ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించే పరిస్థితి ఉండదు. దీంతోపాటు ఒక్కో మేస్త్రి 5 నుంచి 10 ఇళ్లు ఒప్పుకుంటున్నారు. ఇలా అయితే ఏకకాలంలో ఇల్లు పూర్తి చేయడం కూడా కష్టమనే అభిప్రాయం కూడా వ్యక్తం అవుతుంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపించి ఈ సమస్యకు పరిష్కారం చూపించాలని పలువురు లబ్ధిదారులు కోరుతున్నారు.

### ఇజ్రాయెల్,అమెరికా విరుచుకు పడుతున్న వేళ..

## ఇరాన్‌కు ప్రధాని మోదీ ఫోన్ కాల్!



## నాన్ ట్యాక్స్ రెవెన్యూపై

# అధికారులు దృష్టిపెట్టాలి



- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- "అధికారంలోకి వచ్చిన 2023-24 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వానికి ఓఆర్ఆర్, ఎక్సైజ్ ఆదాయాలు రాకుండా పోయాయి
- రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ కానుక, మహాలక్ష్మి, ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇళ్లు సహా పలు కొత్త పథకాలను ప్రజలకు అందిస్తున్నాం
- బడ్జెట్ నిధులు కొన్ని శాఖలు అధికంగా.. మరికొన్ని శాఖలకు తక్కువగా అందుతున్నాయి
- బడ్జెట్‌లో అన్ని శాఖలకు సమానంగా పంచాలి.

హైదరాబాద్

నాన్ ట్యాక్స్ రెవెన్యూ రాబడులను పెంచడంపై అధికారులు దృష్టి సారించాలని ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ అండ్ క్యాపిటల్ సబ్ కమిటీ ఛైర్మన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఆదివారం సచివాలయంలో జరిగిన అసెట్స్ సబ్ కమిటీ మంత్రివర్గ ఉప సంఘం భేటీలో మంత్రులు, కమిటీ సభ్యులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. గత ప్రభుత్వ పథకాలను ఒక్కటి కూడా ఆపకుండా కొత్తగా రూ.33,600 కోట్ల సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. "అధికారంలోకి వచ్చిన 2023-24 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వానికి ఓఆర్ఆర్, - మిగతా3లో



### పంచాయతీ కార్యదర్శులను

## క్రమబద్ధీకరించండి

- మంత్రి సీతక్కకు హరీశ్‌రావు లేఖ
- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పరిస్థితులు ఇందుకు భిన్నంగా మారాయి
- నిధులు విడుదల లేకపోవడంతో గ్రామ పంచాయతీల అభివృద్ధి ఎక్కడిక్కడే నిలిచిపోయింది.
- బిఆర్ఎస్ ప్రభుత్వం 9,350 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను నియమించింది
- ప్రభుత్వ ఆదేశానుసారం గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం వారు ఎంతో శ్రమించారు.



## రాహుల్‌కు 'మేకిన్ ఇండియా' అంటే ఏంటో తెలియదు

- మన దేశంలో ఏం తయారవుతుందో దకూడా ఆయనకు తెలియదు
- యూపీఏ ప్రభుత్వ హయాంలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ 11వ స్థానంలో ఉండేది
- ప్రధాని మోదీ అధికారంలోకి వచ్చాక పదేళ్లలో దేశాన్ని ఐదో ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దారు


# ఫోన్లు ట్యాప్ అయినవారి పేర్లు వెల్లడించాలి

- స్థానిక సంస్థల ఎన్నికలపై ఇంకా నిర్ణయం జరగలేదు
- మంత్రివర్గంలో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని వెల్లడి
- కేసీఆర్, కేటీఆర్ ప్రమేయంతోనే ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు భావిస్తున్నాం
- దీనిలో భాగమైన ప్రతి ఒక్కరూ జైలుకు వెళ్తారు'
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్




హైదరాబాద్

స్థానిక సంస్థల ఎన్నికలపై ఇంకా నిర్ణయం జరగలేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. మంత్రివర్గంలో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. బనకచర్ల విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని చెప్పారు. "కాంగ్రెస్ ముఖ్యనేతలు, పారిశ్రామికవేత్తల ఫోన్లు ట్యాప్ చేసిన చరిత్ర భారాసది. ఫోన్లు ట్యాప్ అయినవారి పేర్లు వెల్లడించాలని సిట్‌ను కోరుతున్నా. కేసీఆర్, కేటీఆర్ ప్రమేయంతోనే ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు భావిస్తున్నాం. దీనిలో భాగమైన ప్రతి ఒక్కరూ జైలుకు వెళ్తారు"అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక ప్రకటన చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలపై ఇంకా నిర్ణయం జరగలేదని.. మంత్రివర్గంలో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. బనకచర్ల విషయంలో కాంగ్రెస్ వెనక్కి తగ్గదంటూ స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ పార్టీకి నేర చరిత్ర ఉందని.. కాంగ్రెస్ ముఖ్య నేతలు, - మిగతా3లో



## ఇరాన్ అన్నంత పని చేసింది

- ప్రపంచ దేశాలపై ప్రభావం!
- హోర్ముజ్ జలసంధి మూసివేతకు ఆ దేశ పార్లమెంట్ ఆమోద ముద్ర వేయడంతో ఇరాన్ ఈ నిర్ణయం
- అమెరికా దాడుల తర్వాత ఓపిక నశించిన ఇరాన్ ఇక హోర్ముజ్ జలసంధి మూసివేతే లక్ష్యంగా పావులు



## 'వర్షాకాలంలోనూ ఏరివేస్తాం'..

- మావోయిస్టులకు కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా హెచ్చరిక
- ఆయుధాలు వీడి, అభివృద్ధి పథంలో కలిసి రావాలని మావోయిస్టులకు పిలుపు
- "ప్రతిసారి వర్షాకాలంలో పరిస్థితులను అనుకూలంగా తీసుకుని మావోయిస్టులు విశ్రాంతి తీసుకునేవారు
- కానీ, ఈసారి వర్షాకాలంలో వారిని నిద్రపోనివ్వం.

## ఇజ్రాయెల్,అమెరికా విరుచుకు పడుతున్న వేళ..

# ఇరాన్‌కు ప్రధాని మోదీ ఫోన్ కాల్!



**ఢిల్లీ:** ఇరాన్‌పై ఇజ్రాయెల్,అమెరికా దాడులకు తెగబడుతున్న వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇరు దేశాలు శాంతి నెలకొల్పేలా చర్చలు జరపాలంటూ భారత ప్రధాని మోదీ ఇరాన్ అధ్యక్షుడితో ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఈమేరకు ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఆ ట్వీట్‌లో 'ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్‌తో నేను మాట్లాడాను. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా జరుపుతున్న దాడుల గురించి చర్చించాం. ఈ దాడులపై ఆందోళన వ్యక్తం చేశాం. ప్రాంతీయంగా శాంతి, భద్రత, స్థిరత్వాన్ని త్వరగా పునరుద్ధరించడానికి, తక్షణ ఉద్రిక్తతలను తగ్గించడం, శాంతి చర్చలు జరపాలని చెప్పినట్లు ' పేర్కొన్నారు. సుదీర్ఘకాలం నుంచి ఇరాన్‌తో పాటు ఇరాన్ మద్దతిస్తున్న హమాస్, హెజ్‌బొల్లా వంటి మిలిటెంట్లు గ్రూపులు ఇజ్రాయెల్‌పై దాడులకు తెగబడుతున్నాయి. ఈ దాడులు తన భద్రతకు ముప్పుగా భావిస్తోంది. అందుకే ఇజ్రాయెల్ హమాస్, హెజ్‌బొల్లాతో పాటు ఇరాన్‌పై దాడుల్ని తీవ్రతరం చేసింది.

**ఇరాన్‌పై అమెరికా ఎందుకు దాడులు చేస్తోంది?**

ఈ ఇరు దేశాల యుద్ధంలో ఇప్పుడు అగ్రరాజ్యం అమెరికా ప్రత్యక్షంగా రంగంలోకి దిగింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాలతో అమెరికా సైన్యం శనివారం (జూన్ 21, 2025న) ఇరాన్‌లోని మూడు ప్రధాన అణు కేంద్రాలపై వైమానిక దాడులు చేసింది. ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్ అనే అణు కేంద్రాలపై %దీ%-2 స్పిరిట్ బాంబర్లతో భారీ బాంబుల వర్షం కురిపించింది. ట్రంప్ సైతం ఈ దాడి విజయవంతమైందని పేర్కొన్నారు. ఈ దాడి ద్వారా అమెరికా అధికారికంగా యుద్ధంలోకి దిగినట్టయింది. ఇరాన్ అణు ఆయుధాలు తయారు చేయకుండా అడ్డుకోవడమే ప్రధాన ఉద్దేశమని ట్రంప్ తెలిపారు. అయితే, ఈ చర్యపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఇది యుద్ధాన్ని మరింత పెంచుతుందా లేక శాంతికి దారి తీస్తుందా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఇది మూడో ప్రపంచ యుద్ధానికి నాంది కావొచ్చని పలువురు నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ఇరాన్‌పై ఇజ్రాయెల్ యుద్ధానికి కారణం**

ఇరాన్ ప్రధానంగా హమాస్ (పాలస్తీనా), హెజ్బొల్లా (లెబనాన్) వంటి మిలిటెంట్ గ్రూపులకు ఆర్థిక సహాయం, ఆయుధాలు, శిక్షణ అందిస్తోంది. ఈ శిక్షణను ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ)లోని ఖుద్స్ ఫోర్స్ అనే విభాగం నిర్వహిస్తోంది. హమాస్: ఇజ్రాయెల్‌పై అక్టోబర్ 7,2023న జరిగిన దాడికి ముందు, హమాస్ మిలిటెంట్లు ఇరాన్‌లో శిక్షణ పొందినట్లు ఇజ్రాయెల్ ఆరోపించింది. వీరికి డబ్బు,ఆయుధాలు,సాంకేతిక సహాయం కూడా అందించినట్లు ఆరోపించింది.

హెజ్ బొల్లా: ఇది లెబనాన్‌లో ఉన్న షియా మిలిటెంట్ గ్రూప్. దీనికి ఇరాన్ మద్దతు ఇస్తుంది. హెజ్ బొల్లాకు ఆయుధాలు, శిక్షణతో పాటు వ్యూహాత్మక సలహాలు సూచనలు ఇస్తోంది. అందకు హెజ్‌బొల్లా, హమాస్‌తో పాటు ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడుల్ని తీవ్రతరం చేసింది. హెజ్‌బొల్లా,హమాస్ గ్రూపుల్ని నిర్వీర్యం చేసింది. ఆ రెండు గ్రూపులకు కీలకంగా వ్యవహరిస్తున్న టాప్ కమాండర్లను హతమార్చింది. ఇప్పుడు ఇరాన్‌పై ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది.

# ఇరాన్ అన్నంత పని చేసింది..



**టెహ్రాన్:** గత కొన్ని రోజులు హార్మూజ్ జలసంధిని మూసివేస్తామంటూ చెబుతూ వస్తున్న ఇరాన్.. అన్నంత పని చేసింది. హార్మూజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు తాజాగా స్పష్టం చేసింది. హార్మూజ్ జలసంధి మూసివేతకు ఆ దేశ పార్లమెంట్ ఆమోద ముద్ర వేయడంతో ఇరాన్ ఈ నిర్ణయం తీసుకుంది. అమెరికా దాడుల తర్వాత ఓపిక నశించిన ఇరాన్ ఇక హార్మూజ్ జలసంధి మూసివేతే లక్ష్యంగా పావులు కదిపింది. దీనికనుగుణంగా పార్లమెంట్ ద్వారా ఆమోద ముద్ర వేయించుకున్న ఇరాన్.. ప్రపంచ దేశాలకు ఎంతో కీలకమైన ఆ జలసంధిని మూసివేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యే అవకాశముంది. అయితే, ఇరాన్ నిర్ణయం ప్రపంచ ముడి చమురు ధరలలో పెరుగుదలకు దారితీయనుంది.

భారత్‌పై చమురు దిగుమతుల ప్రభావం

హార్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేస్తున్నట్లు ప్రకటించిన తరుణంలో చమురు, గ్యాస్ దిగుమతులపై ఆధారపడ్డ భారత్ లాంటి దేశాలపై అత్యంత ప్రభావం చూపే అవకాశం ఉంది. ప్రతి రోజు హార్మూజ్ జలసంధి ద్వారా భారత్‌కు చేరే ముడిచమురే సుమారు 15 లక్షల బ్యారెళ్లు మరి!. ఈ రవాణ ఆగిపోయిందంటే.. రోజుకు 10 నుంచి 12 కోట్ల లీటర్ల పెట్రోలు ఉత్పత్తి కాదన్నమాట. కొంచెం అటు ఇటుగా ఇది మన రోజువారీ వినియోగానికి సమానం. చమురు రవాణా నిలిచిపోవడం వల్ల డీజిల్‌తోపాటు అనేక ఇతర పదార్థాల ఉత్పత్తి కూడా నిలిచిపోతుంది. ఈ కొరతను ఎదుర్కొనేందుకు దేశాలు పోటాపోటీగా చమురు కొనుగోళ్లు మొదలుపెడతాయి. తద్వారా డిమాండ్ పెరిగి ఎక్కువ డాలర్లు ఖర్చు పెట్టాల్సి వస్తుంది. దీంతో రూపాయి విలువ పడిపోతుంది. వస్తువుల ధరలు పెరుగుతాయి. ద్రవ్యోల్బణమూ అదుపులో ఉండదు. అయితే భారత్ ప్రత్యామ్నాయ మార్గాలు చేపట్టింది. అమెరికా, రష్యాల నుంచి చమురు నిల్వలు దిగుమతి పెంచేందుకు భారత్ అడుగులు వేస్తోంది. ఏది ఏమైనా ఇరాన్ నిర్ణయంతో ప్రపంచ దేశాలు చమురు కోసం క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొనే అవకాశాలే ఎక్కువ.

## శాంతి నెలకొని ఒక దశాబ్దం..

# సమైక్యతా సమయం





కొలంబియా రాజధాని బొగొటాలోని ప్రఖ్యాత శాంటా మారియా ప్లాజాలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వేలాది యోగ సాధకులు, ఔత్సాహికులు పాల్గొన్న ఈ వేడుకకు ప్రపంచ ప్రఖ్యాత యోగా గురువు ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్ స్వయంగా హాజరయ్యారు. సరిగ్గా ఒక దశాబ్దం కిందట కొలంబియా ప్రభుత్వం, తీవ్రవాద ఫార్క్ గెరిల్లా సంఘాలు శాంతి ఒప్పందం చేసుకోవటంలో గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్ అత్యంత కీలక పాత్ర పోషించిన విషయం విదితమే. ఆ విధంగా దశాబ్దాలపాటు కొనసాగిన తీవ్రవాద సాయుధ సంఘర్షణకు స్వస్తి చెప్పి పది సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఈ సంవత్సరపు యోగా దినోత్సవ వేడుకలు ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇది కొలంబియాలో శాంతి దశాబ్దానికి గుర్తుగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రసంగించిన గురుదేవ్, యోగాను కేవలం శారీరక వ్యాయామంగా మాత్రమే అనుకోవద్దని, అది మన మానసిక స్థితిని సైతం మార్చగలదని గుర్తు చేశారు. నేడు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందిన యోగా దినోత్సవపు కార్యాచరణను రూపొందించటం గురించి మాట్లాడుతూ, మొట్టమొదటి కామన్ యోగా ప్రోటోకాల్ ను రూపొందించిన కమిటీకి తానుఅధ్యక్షత వహించిన జ్ఞాపకాలను పంచుకున్నారు. "ప్రపంచ జనాభాలో మూడు వంతులకు పైగా ప్రజలు ఈ ప్రోటోకాల్‌ను అనుసరిస్తుండటం నాకు చాలా ఆనందంగా ఉంది. అయితే మానసిక ఆరోగ్య రంగంలో మన పని ఇక్కడితో ఆగదు. ఇది వాస్తవానికి ఆరంభం మాత్రమే." అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బొగోటా కల్చరల్ సెక్రటేరియట్‌కి చెందిన ఆబ్జర్వేటరీ ఆఫ్ కల్చర్ అండ్ కల్చరల్ నాలెడ్జ్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ, "గత కొన్ని వారాలుగా దేశంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొని ఉంది, ఆ ఉద్రిక్తతలను చల్లార్చి, సమతుల్యం తీసుకురావడానికి, బొగోటా దేశ ప్రజలందరికీ ఒక సానుకూల సందేశాన్ని ఇచ్చేందుకు ఈనాడు సరైన సమయం వచ్చింది." అని వ్యాఖ్యానించారు.

2015వ సంవత్సరంలో, కొలంబియాలో శాంతిస్థాపన ఇక అసాధ్యమని చాలామంది అనుకున్న సమయంలో దానిని గురుదేవ్ సాధించారు. దాదాపు 50 సంవత్సరాల పాటు ఫార్క్ (%ఖీూ=జ%) తిరుగుబాటుదారులు, కొలంబియా ప్రభుత్వం మధ్య జరిగిన ఉద్రిక్తతలు, ఘర్షణలు కొనసాగాయి. అనేక శాంతి ఒప్పందాలు విఫలమై, అవిశ్వాసపు అగాధం ఇరువర్గాలలో నెలకొన్న ఆ తరుణంలో గురుదేవ్ ఫార్క్ కమాండర్లతో మూడు రోజుల మధ్యవర్తిత్వ చర్చలు నిర్వహించారు. అహింసను ఆయుధంగా స్వీకరించమని, దేశ భవిష్యత్తు కోసం విస్తృత దృక్పథంతో చర్చలను అంగీకరించమని వారిని కోరారు. ఆయన చొరవతో సంక్షోభానికి పరిష్కారం లభించింది. ఒక సంవత్సరం పాటు సంపూర్ణ కాల్పుల విరమణ ను ఫార్క్ ప్రకటించింది ು అభూతపూర్వమైన ఈ చర్య తరువాతి శాంతి ఒప్పందానికి మార్గాన్ని సిద్ధం చేసింది. పది సంవత్సరాల తరువాత, ఈరోజున గురుదేవ్ మళ్లీ కొలంబియాను సందర్శించారు. కేవలం దశాబ్ది ఉత్సవాన్ని జరుపుకోవడానికి మాత్రమే కాక, మరింత శాంతియుతంగా, ఐక్యతతో కూడిన దక్షిణ అమెరికాను సాధించే దిశగా వారు తమ దృష్టిని సారించారు. బొగోటా, మెడెలిన్, కార్టాజెనా వంటి నగరాల్లో, ఆయన కొలంబియా పార్లమెంట్ సభ్యులు, వ్యాపారవేత్తలు, విద్యావేత్తలను కలుసుకుని, వారికి ధ్యానపు లోతైన అనుభూతిని పరిచయం చేశారు. కొలంబియా పార్లమెంట్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ గురుదేవ్, "కష్టాలనుండి విముక్తమైన ప్రపంచం, మరింత ప్రేమభరితమైన, ఆనందంగా, శాంతితో నిండిన ప్రపంచం అనేది ఇది ఊహా ప్రపంచంలా అనిపించవచ్చు. అది ఒక కలగానే ప్రారంభమవుతుంది. మనం ఈ కలను కనటం ప్రారంభిస్తే, దాన్ని తప్పక నిజం చేయగలమని నేను నమ్ముతున్నాను." అని అన్నారు. అంతకు ముందు జూన్ 20వ తేదీన, సమాజ నిర్మాణంలో గురుదేవ్ చూపిన శ్రద్ధ, నిబద్ధత, ఇంకా స్ఫూర్తివంతమైన, నిరంతర సేవలకు గుర్తింపుగా కార్టాజెనా డే ఇండియాస్ నగర మేయర్ డుమెక్ టుర్‌బే పాజ్ శ్రీశ్రీ ని లిబొలీవార్ గవర్నరేట్ మెడల్ తో సత్కరించి, ప్రపంచంలో శాంతి, ఆనందాలను ప్రోత్సహించడంలో గురుదేవుల పాత్రను శ్లాఘించారు. 2016లో న్యూఢిల్లీలో జరిగిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ వరల్డ్ కల్చర్ ఫెస్టివల్‌కు హాజరైన చిత్రదర్శకురాలు మరియు ఫోటోగ్రాఫర్ లికా గవీష్ తన అనుభవాన్ని పంచుకుంటూ, "నా భాగస్వామి ఒక కేమెరామన్‌గా ఘర్షణ ప్రాంతాల్లో పనిచేశాడు. అక్కడి పరిస్థితులు ఎంత కఠినంగా ఉంటాయో నాకు బాగా తెలుసు. అటువంటి ప్రాంతానికి శాంతిని తీసుకురావడంలో గురుదేవ్ పాత్ర పోషించారన్న విషయం నన్ను బాగా కదిలించింది. ప్రపంచం ఆయనకు ఎంతో ఋణపడి ఉంటుంది." అని ఉద్వేగ భరితంగా గుర్తుచేసుకున్నారు.

## 'వర్షాకాలంలోనూ ఏరివేస్తాం'



**ఇంటర్నెట్ డెస్క్:** వర్షాకాలంలోనూ మావోయిస్టు ఏరివేత ఆపరేషన్లు కొనసాగిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఆయుధాలు వీడి, అభివృద్ధి పథంలో కలిసి రావాలని మావోయిస్టులకు పిలుపునిచ్చారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఛత్తీస్‌గఢ్ చేరుకున్న అమిత్ షా.. రాయ్‌పుర్ అటల్ నగర్‌లో నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీ (ఎన్ఎఫ్ఎస్‌యూ) క్యాంపస్, సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లకు శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రసంగించారు. "ప్రతిసారి వర్షాకాలంలో పరిస్థితులను అనుకూలంగా తీసుకుని మావోయిస్టులు విశ్రాంతి తీసుకునేవారు. కానీ, ఈసారి వర్షాకాలంలో వారిని నిద్రపోనివ్వం. 2026 మార్చి నాటికి మావోయిస్టు రహిత భారత్ లక్ష్యాన్ని సాధించే దిశగా మరింత ముందుకెళ్తాం" అని అమిత్ షా పేర్కొన్నారు. మావోయిస్టులు లొంగిపోవాలని, ఆయుధాలు వీడి.. అభివృద్ధి ప్రయాణంలో చేరాలని పిలుపునిచ్చారు. వారితో చర్చలు అవసరం లేదన్నారు. సాయుధ పోరాటాన్ని వదులుకుని జనజీవన స్రవంతిలో చేరే వారికి మరింత సాయం చేసేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు.

**అమెరికా దాడులు.. ఇరాన్ అధ్యక్షుడికి ప్రధాని మోదీ ఫోన్**

2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే ప్రధాని మోదీ దార్శనికత చాలా స్పష్టంగా ఉందని అమిత్ షా అన్నారు. "మా ప్రభుత్వం కేవలం ఆవిష్కరణలు, మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక, ఆర్థికాభివృద్ధిపైనే దృష్టి పెట్టడం లేదు. సకాలంలో న్యాయం అందించేందుకూ చర్యలు తీసుకుంటోంది. కొత్త చట్టాలు దీనికి దోహదపడతాయి" అని తెలిపారు. ఇదిలా ఉండగా.. నక్సలిజం సమస్యపై ఛత్తీస్‌గఢ్‌తోపాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఝార?ండ్, ఒడిశా ఉన్నతాధికారులతో అమిత్ షా సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు.

## రాహుల్‌కు 'మేకిన్ ఇండియా' అంటే ఏంటో తెలియదు



**ముంబయి:** 'మేకిన్ ఇండియా' కాస్తా 'అసెంబ్లింగ్ ఇండియా'గా మారిందంటూ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన పోస్టుపై మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ మండిపడ్డారు. రాహుల్‌కు మేకిన్ ఇండియా అంటే ఏమిటో తెలియదన్నారు. అంతేకాకుండా మన దేశంలో ఏం తయారవుతుందో కూడా ఆయనకు తెలియదని ఆక్షేపించారు. ముంబయిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. యూపీఏ ప్రభుత్వ హయాంలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ 11వ స్థానంలో ఉండేదని, ప్రధాని మోదీ అధికారంలోకి వచ్చాక పదేళ్లలో దేశాన్ని ఐదో ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దారని కూడా ఆయనకు తెలియకపోవచ్చని విమర్శించారు. రాబోయే రెండేళ్లలో దేశం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అవుతుందని తెలిపారు. రాహుల్ కొంత హోం వర్క్ చేయాలని హితవు పలికారు. ప్రధాని మోదీ నినాదాలివ్వడంలోనే ఆరితేరారని, దేశ సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారని రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. 'మేకిన్ ఇండియా' నినాదంతో మోదీ ఊదరగొడుతున్నా దేశంలో ఉత్పాదకత కనిష్ఠ స్థాయికి పడిపోయిందని, నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. 'మేకిన్ ఇండియా' కాస్తా 'అసెంబ్లింగ్ ఇన్ ఇండియా'గా మారిందని ధ్వజమెత్తారు. దిల్లీలోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ మార్కెట్ 'నెహ్రూ ప్లేస్'లో తాజాగా పర్యటించిన రాహుల్.. అక్కడ పనిచేసే టెక్నీషియన్లతో ముచ్చటించిన వీడియోను ఆయన షేర్ చేసుకున్నారు.

## 'పహల్గామ్' ఉగ్రవాదులకు ఆశ్రయం.. ఇద్దరు అరెస్ట్




న్యూఢిల్లీ: పహల్గామ్ ఉగ్రదాడిలో భాగస్వామ్యం కలిగిన ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించిన ఇద్దరిని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)ఆదివారం అరెస్టు చేసింది. వీరిని పహల్గామ్‌కు చెందిన పర్వైజ్ అహ్మద్ జోథర్, బషీర్ అహ్మద్ జోథర్‌లుగా గుర్తించింది. పాకిస్తాన్ కేంద్రంగా పనిచేస్తున్న లష్కరే తోయిబా (ఎల్ఈటీ)తో సంబంధం కలిగిన ముగ్గురు సాయుధ ఉగ్రవాదులకు వీరు ఆశ్రయం కల్పించడంలో పాటు వారికి ఆహారం, ఇతర సదుపాయాలు కల్పించారని ఎన్ఐఏ ఒక ప్రకటనలో తెలిపింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ ఉగ్రదాడి కేసుపై ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది. ఈ దాడికి ముందు హిల్ పార్క్ ప్రాంతంలోని ఈ ఉగ్రవాదులను నిందితులు దాచి ఉంచారని దర్యాప్తు అధికారులు వెల్లడించారు. విచారణ సమయంలో పర్వైజ్, బషీర్ ఈ ఉగ్రదాడిలో పాల్గొన్నవారి గుర్తింపులను వెల్లడించారని, వారు పాకిస్తానీ జాతీయులని నిర్ధారించారని దర్యాప్తు అధికారులు వెల్లడించారు. పర్యాటకులను వారి మతపరమైన గుర్తింపు ఆధారంగా ఉగ్రవాదులు దాడులకు పాల్పడ్డారు. ఇది ఇటీవలి కాలంలో ఈ ప్రాంతంలో జరిగిన భారీ ఉగ్రదాడులలో ఒకటిగా నిలిచింది. చట్టవిరుద్ధ కార్యకలాపాల (నివారణ) చట్టం, 1967లోని సెక్షన్ 19 కింద వీరిద్దరినీ అరెస్టు చేశారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లోని బైసరన్ లోయలో పాకిస్తాన్ ఉగ్రవాదులు పర్యాటకులపై కాల్పులు జరిపి, 26 మందిని పొట్టనపెట్టుకున్నారు. ఈ దాడుల్లో16 మంది గాయపడ్డారు.

# వైఎస్సార్ కృష్ణాని దోచుకెళ్లాడు.. చంద్రబాబు గోదావరిని దోచుకుంటున్నాడు



**సూర్యాపేట :** బనకచర్ల ప్రాజెక్టుకు వత్తాసు పలికిన రేవంత్ రెడ్డి, బండి సంజయ్ వ్యాఖ్యలపై మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు రూపంలో మరోసారి తెలంగాణ జలదోపిడికి గురవుతుంది. గతంలో రాజశేఖర్ రెడ్డి కృష్ణాని దోచుకపోతే.. నేడు చంద్రబాబు గోదావరిని దోచుకుంటున్నాడు. కాంగ్రెస్, తెలుగుదేశం రెండూ తెలంగాణకు ద్రోహం చేసిన పార్టీలే. ఆ రెండిటి కలయికలో పుట్టిన హైబ్రిడ్ కలుపు మొక్క రేవంత్ రెడ్డి. అటువంటి వ్యక్తి మనకు ముఖ్యమంత్రి ఉండడం మన దురదృష్టకరం అని మండిపడ్డారు. ఉన్న తెలంగాణను ఉడగొట్టి ఆంధ్రలో కలిపింది కాంగ్రెస్ పార్టీ. ఆనాడు వందలాది మందిని బలిగోన్నది కూడా కాంగ్రెస్ పార్టీనే. కేసీఆర్ సారధ్యంలో కాంగ్రెస్ పార్టీని ఒప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించే క్రమంలో ఆనాడు అడ్డుపడ్డది చంద్రబాబు. తెలంగాణలో వలసలు, కరువు కాటకాలు, ఆకలి చావులకు కారణమైంది టిడిపి, కాంగ్రెస్ పార్టీలే. తెలంగాణ ప్రజలు మళ్లీ కరవు కోరలో పడేలా రేవంత్ పాలన కొనసాగుతోందని జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు. నదులు ఎక్కడ ఉన్నాయో తెలియని రేవంత్.. ఇక్కడ దేనినైనా అమ్మడానికి వెనకాడట్లేదు. తన స్వార్థం కోసం ఎంతటి దుర్మార్గానికైనా దిగజారుతున్న నాయకుడు రేవంత్ రెడ్డి. కృష్ణ ఎప్పుడో కృష్ణార్పణం.. ఆంధ్రార్పణం అయింది.. 350 టీఎంసీల ప్రాజెక్టును కట్టి రాజశేఖర్ రెడ్డి దుర్మార్గంగా కృష్ణా నీళ్లను తీసుకుపోతుంటే ఆనాటి కాంగ్రెస్, టిడిపి నాయకులు నోరు మెదపలేదు. ఈనాడు గోదావరిని కూడా దోచుకుపోతుంటే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండి కూడా నోరు మెదపరిని దుస్థితి. మన నీళ్లు మనం వాడుకోవడానికి చంద్రబాబు అనుమతి అవసరమా..? రేవంత్ రెడ్డి తన పదవిని కాపాడుకోవడం కోసం తెలంగాణ మొత్తం దోచుకుపోయినా స్పందించడా..? ఈ దారుణాన్ని బిఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ సహించదు.. కేసీఆర్ మరో ఉద్యమం చేస్తే తప్ప తెలంగాణ జలదోపిడిని ఆపలేం అని జగదీశ్ రెడ్డి చెప్పారు. ఏడాదిన్నర పాలనలో ఒక్కరోజు కేసీఆర్ పెట్టిన సభతోనే కాంగ్రెస్ పార్టీలో వణుకు మొదలైంది. తెలంగాణ హక్కుల్ని ఆంధ్రకు అమ్ముతుంటే కేసీఆర్ చూస్తూ కూర్చోడు. హక్కుల సాధనలో తెలంగాణ ప్రజల తిరుగుబాటును చరిత్ర ఏనాడో చూసింది. గొప్ప గొప్ప నియంతలే మట్టి కరిచారు. కుక్కమూతి పిందెలు తెలంగాణ చైతన్యం ముందట నిలబడలేవు. రేవంత్ బాసుల మెడలు వంచే కేసీఆర్ తెలంగాణ తెచ్చిండు. మోడీ, చంద్రబాబు, రేవంత్‌ల కుట్రలను తిప్పి కొట్టి తెలంగాణ హక్కులను కాపాడటంలో బీఆర్ఎస్ ముందుంటది. కేసీఆర్ ఉండగా తెలంగాణ ప్రజలకు నష్టం కలగనివ్వడు.. ప్రజలందరినీ ఐక్యం చేసి రాష్ట్ర సాధన ఉద్యమాన్ని తలపించేలా మరో ఉద్యమం తప్పదు అని మాజీ మంత్రి హెచ్చరించారు. కృష్ణా, గోదావరి నదుల్లో మనకున్న వాటాను కేసీఆర్ తప్పకుండా కాపాడుతాడు.. ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీ మరో పోరాటానికి సిద్ధమైతది. అభివృద్ధిలో అన్ని ప్రతిపక్షాలను కలుపుకొని పోతే తప్ప పాలించడం మీ వల్లకాదు. ప్రాంతీయేతరుడు ద్రోహం చేస్తే ప్రాంతం అవతలికి ప్రారద్రోలదాం.. ప్రాంతం వాడే ద్రోహం చేస్తే ఇక్కడనే పాతిపెడదామన్న కాళోజీ మాటలను తెలంగాణ నిజం చేస్తుంది. తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడడానికి బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ ఉన్నారు. రేవంత్ నాటకాన్ని.. చంద్రబాబు ద్రోహాన్ని బయటపెట్టి తెలంగాణ హక్కుల్ని కాపాడుకుంటామని ఆయన స్పష్టం చేశారు. బండి సంజయ్, రేవంత్ రెడ్డి వీళ్లంతా తెలంగాణ ద్రోహులే.. వీళ్లలో ఏ ఒక్కడికి తెలంగాణ ప్రజల పట్ల, అభివృద్ధి పట్ల సోయి లేదు. ఈ దేశంలో జాతీయ పార్టీలు ఎప్పుడూ తెలంగాణకు న్యాయం చేయలేదు. ఆ తర్వాత వచ్చిన తెలుగుదేశం పార్టీ ఇంకా పెద్ద ద్రోహం చేసింది. తెలంగాణ హక్కుల్ని, అస్తిత్వాన్ని కాపాడింది కేవలం బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ మాత్రమే. బిజెపికి ఎనిమిది మంది ఎంపీలను ఇస్తే మనకిచ్చిన రిటర్న్ గిఫ్ట్ బనకచర్ల రూపంలో చంద్రబాబుకు గోదారి నీళ్లను దోచిపెట్టడం. బిజెపి, కాంగ్రెస్ వాళ్ళకు పదవుల సోయి తప్ప తెలంగాణ ప్రజల పట్ల సోయున్న వాళ్ళెవరూ లేరు. కేసీఆర్‌ని జైల్లో పెట్టేందుకు కాంగ్రెస్, బిజెపి ఒకల్ని మించి మరోకరు పోటీ పడుతున్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా కేసీఆర్‌ని జైల్లో పెట్టడం ఎవరి తరం కాదు. 11 ఏళ్ల నుంచి ఈడీ, ఐటీ, ఏసీబీ, సిఐడిలు కేసీఆర్ పై డేగ కళ్ళు వేసుకొని చూసినయి. అందరి కుట్రలను తిప్పికొట్టి తెలంగాణను దేశంలోనే నెంబర్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత కేసిఆర్‌ది. ఎప్పటికైనా కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష. ఇప్పటికే బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా వారిపైనా మూడున్నర వేలకు పైగా కేసులు పెట్టింద్రు. ఎవరెన్ని కుట్రలతో కేసులు పెట్టినా భయపడేది లేదు. కేసీఆర్ నాయకత్వంలో ప్రజలందరి చైతన్యంతో మరో ఉద్యమం తప్పదు అని జగదీశ్ రెడ్డి హెచ్చరించారు.

# పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించండి



**హైదరాబాద్ :** గ్రామాల్లో కుంటుపడిన పారిశుద్ధ్యం, మాజీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల పెండింగ్ బిల్లుల చెల్లింపు, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ, ఇతర సమస్యల గురించి మంత్రి సీతక్కకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు లేఖ రాశారు. గ్రామాల సమగ్ర అభివృద్ధిలో భాగంగా 2019లో నాటి సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం 9,350 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను నియమించింది. ప్రభుత్వ ఆదేశానుసారం గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం వారు ఎంతో శ్రమించారు. గ్రామ పంచాయతీలకు సకాలంలో నిధులు మంజూరు చేయడం, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ అధికారుల కృషి వల్ల తెలంగాణ గ్రామాలు అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలిచాయి. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పరిస్థితులు ఇందుకు భిన్నంగా మారాయి. నిధులు విడుదల లేకపోవడంతో గ్రామ పంచాయతీల అభివృద్ధి ఎక్కడిక్కడే నిలిచిపోయింది. పారిశుద్ధ్యం పడకేసింది. వీధి దీపాల నిర్వహణ లేక పల్లెలు అంధకారంలో ఉంటున్నాయి. చివరకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ట్రాక్టర్లలో డీజిల్ పోయించలేక, ఆర్టీఏ టాక్స్ కట్టలేక అధికారులకు తాళాలు అప్పగిస్తున్న దుస్థితి వచ్చింది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోయినప్పటికీ, పంచాయతీ అధికారులు అప్పులు తెచ్చి మరీ నిర్వహణ కొనసాగించే ప్రయత్నం చేసారు. ఒకవైపు రోజురోజుకీ అప్పులు పెరగటం, మరోవైపు ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడం వల్ల పంచాయతీ కార్యదర్శులపై ఆర్థిక భారం మరింత పెరిగింది. దీంతో వారు మానసిక ఆందోళనకు గురవుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తే నిధులు విడుదల మరింత కష్టతరం అవుతుందని బాధపడుతున్నారు. ఇదే విధంగా మాజీ సర్పంచులు సైతం చేసిన పనులకు బిల్లులు రాక తీవ్ర ఆందోళన చెందుతున్నారు అని హరీశ్‌రావు తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ కింది సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

1. గ్రామ పంచాయతీలకు సంబంధించిన నిధులను వెంటనే విడుదల చేయాలి.
2. చేసిన పనులకు గాను మాజీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి.
3. "అభయహస్తం" మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం, ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా క్రమబద్ధీకరించాలి.
4. వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో స్పెషల్ డ్రైవులు నిర్వహించి, పారిశుద్ధ్యం పెంపొందించాలి.
5. గత మూడు నెలలుగా పారిశుధ్య కార్మికులకు వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే వారికి వేతనాలు చెల్లించాలి.
6. గతేడాది నవంబర్ లో నిర్వహించిన ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఇప్పటి వరకు వేతనాలు చెల్లించకపోవడం శోచనీయం. వెంటనే వారి వేతనాలు విడుదల చేయాలి.

## మరో హనీమూన్ మర్డర్: తెలుగు రాష్ట్రాల్లో కలకలం..

# పెళ్లైన నెల రోజులకే భర్త హత్య



కర్నూల్: మేఘాలయ హనీమూన్ మర్డర్ తరహాలో.. తెలుగు రాష్ట్రాల్లో మరో హనీమూన్ మర్డర్ కలకలం రేపుతోంది. పెళ్లైన నెలరోజులకే, కొత్త పెళ్లి కొడుకు దారుణంగా హతమయ్యాడు. ఈ హత్యకు పాల్పడింది బాధితుడి భార్యేనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 11 రోజులకే హనీమూన్ పేరుతో ప్రియుడు రాజ్ కుష్వాహతో కలిసి భార్య సోనమ్ రఘువంశీతన భర్త రాజా రఘువంశీని మేఘాలయాలో హతమార్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఇదే తరహా ఘటన తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టిస్తోంది. అయితే, ఈ హనీమూన్ హత్య ప్రణాళికా హత్యా? లేక పాతకక్షల కారణంగా జరిగిందా? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. వివరాల్లోకి వెళితే.. జోగులాంబ గద్వాల జిల్లాలో అదృశ్యమైన యువకుడు నంద్యాల జిల్లా పాంద్యంలో హత్యకు గురయ్యాడు. మహబూబ్ నగర్ పట్టణం ఘంటవీధికి చెందిన జి.తేజేశ్వర్ లైసెన్స్ సర్వేయర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 17నుంచి తేజేశ్వర్ కనపకడపోవడంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తేజేశ్వర్ నంద్యాల జిల్లా పాణ్యం సమీపంలోని పిన్నాపురంలో దారుణ హత్యకు గురయ్యాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కర్నూలు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడు తేజేశ్వర్‌కు కర్నూల్ చెందిన యువతితో వివాహం జరిగింది. నిందితుల్ని గుర్తించిన కఠినంగా శిక్షించాలని బాధితుని కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. మే 18న బీచ్‌పల్లిలో తేజేశ్వర్‌కు కర్నూలు జిల్లాకు చెందిన యువతితో వివాహం జరిగింది. వివాహం జరిగిన రోజుల వ్యవధిలో భర్త తేజేశ్వర్ హత్యకు గురికావడం కలకలం రేపింది. తేజేశ్వర్ హత్యపై అతని కుటుంబ సభ్యులు, స్నేహితులు అతని భార్యపై అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బాధితుడి బంధువుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## అలా చేస్తే.. కేంద్రం ఇజ్జత్ పోయేది



**కరీంనగర్ జిల్లా:** కాళేశ్వరం విషయంలో ఏం జరుగుతుందో అందరికీ తెలిసిందేనని.. కేసీఆర్ కుటుంబానికి రేవంత్ ప్రభుత్వం రక్షణ కవచంలా మారిపోయిందంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. ఆదివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఏ ఒక్క స్కాంలో కూడా కనీస చర్యలు లేకపోవడమే అందుకు సాక్ష్యమన్నారు. అందుకే.. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి అవకాశం ఇవ్వాలని తెలంగాణా ప్రజలు డిసైడ్ అయ్యారని బండి సంజయ్ చెప్పుకొచ్చారు. "కాళేశ్వరం కేసీఆర్ కుంటుంబానికి ఏటీఎంలా మారింది. నిజాయితీగా పదకొండేళ్ల నుంచి పాలన చేస్తోన్న మోదీ నుంచి అమిత్ షా అందరూ అదే చెప్పారు. కాళేశ్వరం అవినీతి, అక్రమాలతో కూడిన ప్రాజెక్ట్. కాళేశ్వరం ప్రాజెక్టులో పని చేసిన అధికారులే వందల కోట్లు సంపాదించుకున్నారు. ఈ అవినీతిపై విచారణను రేవంత్ సర్కార్ అధికారులకే పరిమితం చేయొద్దు. సీడబ్ల్యూసీ 1986 నుంచి 2013 వరకు 160 టీఎంసీల నీటి లభ్యత ఉన్నదంటే.. కేసీఆర్ కుటుంబానికి మాత్రం నీటి లభ్యత ఎందుకు కనిపించలేదు..?" అంటూ బండి సంజయ్ ప్రశ్నించారు. "ఈ రిపోర్ట్ ప్రకారం ప్రాజెక్టు కడితే 38 వేల కోట్లలో ప్రాజెక్టు కడితే.. ఇవాళ లక్షా 20 వేల కోట్లు అయ్యేవా?. జాతీయ హోదా ఇస్తే కేంద్రం ఇజ్జత్ పోయేది. ఇంకా సిగ్గు లేకుండా జాతీయ హోదా అడుగుతున్నారు. ఎన్డీఎస్ఏ తాగి కూర్చున్న కమిటీ కాదు.. చట్టబద్ధంగా ఏర్పడిన కమిటీ. క్యాబినెట్‌లో ఎప్పుడు పెట్టారు?. ఎప్పుడు సబ్ కమిటీ నివేదిక ఇచ్చింది?. ఎప్పుడు ప్రాజెక్ట్ ప్రారంభించారో రేవంత్ ప్రభుత్వం ఎందుకు బయటపెట్టడం లేదు..?. కాళేశ్వరం లేకున్నా ఇవాళ పంట దిగుబడి ఎందుకు పెరిగిందో బీఆర్ఎస్ చెప్పాలి. రేవంత్ సర్కార్ వచ్చాక వారు విచారణ చేయరు.. సీబీఐకి అప్పగించరు" అంటూ బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

## నాన్ ట్యాక్స్ రెవెన్యూపై అధికారులు దృష్టిపెట్టాలి

-మొదటిపేజీ తరువాయి

ఎక్సైజ్ ఆదాయాలు రాకుండా పోయాయి. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ కానుక, మహాలక్ష్మి, ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇళ్లు సహా పలు కొత్త పథకాలను ప్రజలకు అందిస్తున్నాం. బడ్జెట్ నిధులు కొన్ని శాఖలు అధికంగా.. మరికొన్ని శాఖలకు తక్కువగా అందుతున్నాయి. బడ్జెట్‌లో అన్ని శాఖలకు సమానంగా పంచాలి. శాఖల మధ్య ఖర్చు అంతరాలను తగ్గించి.. అన్నింటినీ ఒకే స్థాయిలోకి తీసుకురావాలి. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో పెండింగ్‌లో ఉన్న ముఖ్యమైన ప్రాజెక్టుల ప్రాముఖ్యతను అనుసరించి వెంటనే పూర్తి చేయాలి. రాష్ట్ర అవసరాలు, ప్రాముఖ్యతల మేరకు బడ్జెట్ నిధులు ఖర్చు చేయాలి. రెవెన్యూ తీసుకువచ్చే శాఖలు, విభాగాలపై దృష్టి సారించాలి. పబ్లిక్ ఇంట్రెస్ట్, అభివృద్ధి, ప్రజా సంక్షేమం, ప్రజాప్రభుత్వం ఆలోచనల మేరకు అందరూ పనిచేయాలి. అన్ని శాఖలు సమానంగా అభివృద్ధి చెందితేనే రాష్ట్రం సంపూర్ణ స్థాయిలో ముందుకు వెళ్తుంది. రాబోయే పది రోజుల్లో రేషనలైజేషన్ పూర్తి చేసి సమగ్రమైన ప్రణాళికలు రూపొందించాలి"అని అధికారులకు భట్టి విక్రమార్క దిశానిర్దేశం చేశారు.

## ఫోన్లు ట్యాప్ అయినవారి పేర్లు వెల్లడించాలి

-మొదటిపేజీ తరువాయి

పారిశ్రామికవేత్త ఫోన్లు ట్యాప్ చేసిన చరిత్ర బీఆర్ఎస్‌ది అంటూ వ్యాఖ్యానించారు. మొత్తం 650 మంది ఫోన్లు ట్యాప్ చేసిన చారిత్రక దౌర్భాగ్యానికి బీఆర్ఎస్ పార్టీ పాల్పడిందని ఆరోపించారు. ఫోన్లు ట్యాప్ అయిన వారి పేర్లు వెల్లడించాలని సిట్‌ను కోరుతున్నామన్నారు. కేసీఆర్, కేటీఆర్ ప్రమేయంతోనే ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు భావిస్తున్నామని.. దీనిలో భాగమైన ప్రతి ఒక్కరు జైలుకు వెళ్తారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. తమలాంటి నాయకుల ఫోన్లతో పాటు రాష్ట్రంలోని పలువురు ప్రముఖుల ఫోన్లు ట్యాప్ చేశారని ఆయన మండిపడ్డారు. ఇది దేశ చరిత్రలోనే అతి పెద్ద నేరమని.. ఈ వ్యవహారంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరూ జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. ఇదిలా ఉండగా.. కాళేశ్వరం ప్రాజెక్టుపై మహేష్ కుమార్ గౌడ్ మరోసారి విమర్శలు చేశారు. కాళేశ్వరం పేరుతో కోట్లు నదుల్లో కలిపారని విమర్శించారు. నాసిరకం పనులతో ప్రజాధనాన్ని వృథా చేశారని ఆరోపించారు.

## గతంలో పనిచేసిన సంస్థకే కన్నం.. రూ.48 లక్షలు చోరీ చేసిన నిందితుడు అరెస్ట్



**హైదరాబాద్:** గతంలో పనిచేసిన సంస్థకే కన్నం వేసిన ఓ ప్రబుద్ధుడు రూ.48లక్షలు అపహరించాడు. ఈ ఘటనలో బేగంపేట పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుడి నుంచి రూ.46లక్షలు స్వాధీనం చేసుకున్నట్టు ఉత్తర మండలం డీసీపీ రష్మీ పెరుమాళ్ తెలిపారు. బేగంపేట ఠాణా పరిధిలోని పాటిగడ్డ సన్ స్టీల్స్‌లో శుక్రవారం రాత్రి చోరీ జరిగినట్లు పోలీసులు తెలిపారు. గతంలో అదే కంపెనీలో పనిచేసిన గిరిదారి సింగ్‌ను వివిధ కారణాలతో ఉద్యోగం నుంచి తొలగించారు. మొన్న అర్ధరాత్రి సన్ స్టీల్స్ కంపెనీ వెనుక వైపు నుంచి అద్దం ధ్వంసం చేసి లోపలికి ప్రవేశించాడు. అనంతరం లాకర్‌ను పగులగొట్టి అందులో ఉన్న నగదు అపహరించుకొని బస్సులో పరారయ్యాడు. దుకాణం యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న బేగంపేట పోలీసులు సీసీ కెమెరాలు ఆధారంగా గిరిదారి సింగ్‌ను ఆదిలాబాద్‌లో గుర్తించి అక్కడి పోలీసుల సహకారంతో అదుపులోకి తీసుకున్నారు.

## ప్రభుత్వం ప్రధాన లక్ష్యం.. విద్య, వైద్యం, వ్యవసాయం: మంత్రి శ్రీధర్‌బాబు

**కరీంనగర్:** అందరి సహకారంతో అన్ని రంగాల్లో తెలంగాణ అగ్రగామి రాష్ట్రంగా నిలుస్తోందని మంత్రులు వ్యాఖ్యానించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో విద్య, వైద్యం, వ్యవసాయంపై మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రులు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రధాన లక్ష్యం.. విద్య, వైద్యం, వ్యవసాయమని, ఈ విషయంలో పూర్తి బాధ్యత కలెక్టర్లదేనని మంత్రి శ్రీధర్‌బాబు తేల్చి చెప్పారు.

# సంపాదకీయం

## యోగా విరామ బటన్

ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖ నగరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో లక్షలాది మంది పాల్గొన్నారు. అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా ఈ కార్యక్రమం కోసం ప్రత్యేకంగా విచ్చేసి.. యోగాంధ్రలో పాల్గొన్నారు. యోగా కేవలం వ్యక్తిగత సాధన మాత్రమే కాకుండా, ప్రపంచ భాగస్వామ్యానికి మాధ్యమంగా మారాలని, ప్రతి దేశం, సమాజం యోగాను తమ జీవన విధానంలో, ప్రభుత్వ విధానంలో భాగంగా చేసుకోవాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన, యోగా కేవలం వ్యాయామం కాదని, అదొక జీవన విధానమని అన్నారు. "యోగా అంటే సరళంగా చెప్పాలంటే కలపడం. ఇది ప్రపంచాన్ని కలిపింది" అని ఆయన తెలిపారుయోగా ప్రపంచాన్ని కలిపింది. 175 దేశాల్లో యోగా చేయడం సాధారణ విషయం కాదు. ఇది మనతోనే సాధ్యమైంది. ప్రపంచవ్యాప్తంగా కోట్ల మంది జీవనశైలిని యోగా మార్చింది. నేవీకి చెందిన నౌకల్లో యోగాసనాలు వేస్తున్నారు. యోగా అందరి కోసం. ప్రగతి, ప్రకృతి సంగమస్థలి విశాఖ నగరం. చంద్రబాబు, పవన్, లోకేష్‌కు అభినందనలు. వన్ ఎర్త్.. వన్ హెల్త్ థీమ్‌తో ఈ సారి యోగా డే జరుపుకుంటున్నాం. ప్రపంచంతో మనం అనుసంధానం కావడానికి యోగా ఉపయోగపడుతుంది. అందరి క్షేమమే నా కర్తవ్యమని భారతీయ సంస్కృతి నేర్పుతుంది. ప్రపంచం ఏదో ఒక సమస్యను ఎదుర్కొంటుంది. ఈ పరిస్థితుల్లో యోగా శాంతికి తోడ్పడుతుంది. యోగా మనలో మానవత్వం పెంచుతుంది. వ్యక్తిగత క్రమశిక్షణకు యోగా ఒక అద్భుత సాధనం. నేను నుంచి మనం అనే భావనకు తీసుకెళ్లే ఆయుధం. ఒబేసిటీ అనేది ప్రపంచానికి పెద్ద సమస్య. తీసుకునే ఆహారంలో నూనె పదార్థాలను 10 శాతం తగ్గించాలి. యోగాను ఒక ఉద్యమంలా తీసుకెళ్లాలి. అందరికి యోగాతో ప్రతి రోజు మొదలవ్వాలి." అని ప్రధాని మోదీ అన్నారు. ప్రధాన మంత్రి మోదీ మాట్లాడుతూ, జూన్ 21వ తేదీని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా గుర్తించాలని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీకి భారతదేశం ఒక తీర్మానాన్ని సమర్పించిన రోజును గుర్తు చేసుకున్నారు. చాలా తక్కువ సమయంలో, ప్రపంచంలోని 175 దేశాలు మన దేశంతో నిలబడ్డాయి. నేటి ప్రపంచంలో ఈ ఐక్యత మరియు మద్దతు సాధారణ సంఘటన కాదు" అని ఆయన అన్నారు. సమకాలీన కాలంలో భౌగోళిక రాజకీయ అశాంతి మరియు ప్రాంతీయ అస్థిరతను ప్రస్తావిస్తూ, మోదీ "యోగా మనకు శాంతి దిశను ఇస్తుంది" అని అన్నారు. "మానవాళికి శ్వాస తీసుకోవడానికి, సమతుల్యం చేయడానికి మరియు తిరిగి సంపూర్ణంగా మారడానికి యోగా ఒక విరామ బటన్" అని ఆయన అన్నారు. యోగాను శతాబ్దాల నుంచి ఋషులు ఆచరిస్తున్నారు. ప్రస్తుతం, ప్రపంచం మొత్తం యోగా ప్రాముఖ్యతను అర్థం చేసుకుంది. దానిని అంగీకరించింది. నేడు, దేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా ప్రజలు యోగాభ్యాసం ద్వారా తమను తాము ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. యోగా బరువు తగ్గడానికి ఒక మార్గం మాత్రమే కాదు. యోగాభ్యాసం సమయంలో, అనేక రకాల ఆసనాలు, కార్యకలాపాలు చేస్తుంటారు. ఇది ఒక వ్యక్తికి శారీరకంగా, మానసికంగా ప్రయోజనం చేకూరుస్తుంది. క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల శరీర నొప్పి, శరీర భంగిమ, అనేక ఆరోగ్య సమస్యలు మెరుగుపడతాయి. బహుశా అందుకే నేటి కాలంలో, పిల్లల నుంచి వృద్ధుల వరకు, ప్రతి ఒక్కరూ తమ ఫిట్‌నెస్ దినచర్యలో యోగాను చేర్చుకోవడానికి ఇష్టపడతారు. కానీ మీరు యోగా నుంచి నిజంగా ప్రయోజనాలను పొందుతున్నారో లేదో తెలుసుకోవడం కూడా చాలా ముఖ్యం. కాబట్టి ఈ వ్యాసంలో ఇప్పుడు మనం యోగా వల్ల కలిగే ప్రయోజనాలు తెలుసుకుందాం. మీరు యోగాను క్రమం తప్పకుండా, సరిగ్గా సాధన చేసినప్పుడు, అది మీ శరీరం వశ్యతను మెరుగుపరుస్తుంది. మీ కీళ్ళు, కండరాలలో కదలిక పరిధి పెరుగుదలను మీరు గమనించవచ్చు. మీ కాలి వేళ్లను తాకడం, వెనుకకు వంగడం లేదా గతంలో కష్టంగా అనిపించిన భంగిమలను చేయడం మీకు సులభం అనిపించవచ్చుమీరు క్రమం తప్పకుండా యోగా సాధన చేసినప్పుడు, అది మీ శరీర భంగిమను కూడా మెరుగుపరుస్తుంది. ఇప్పుడు మీరు మీ భంగిమ గురించి ఎక్కువ ఆలోచించాల్సిన అవసరం లేదు. కానీ మీరు నిలబడటం లేదా నిటారుగా కూర్చోవడం అవసరం. మీ వెన్నెముక అమరిక మెరుగుపడుతుంది. మీరు వంగడం వంటి సమస్య నుంచి కూడా దూరం అవుతారు. అంతే కాదు, శరీర భంగిమ సరిగా లేకపోవడం వల్ల కలిగే మెడ నొప్పి, వెన్నునొప్పి వంటి సమస్యలను కూడా దూరం చేస్తుంది. యోగా సాధన ప్రారంభించినప్పుడు, కొన్ని రోజుల్లోనే మీలో మార్పును మీరు అనుభూతి చెందడం ప్రారంభిస్తారు. యోగా ఆరోగ్యానికి మేలు చేసినప్పుడు, కొన్ని సానుకూల మార్పులు కనిపించడం ప్రారంభిస్తాయి. ఉదాహరణకు, ఇది శరీర శక్తి స్థాయిని పెంచుతుంది. మీరు రోజంతా మరింత చురుకుగా ఉంటారు. మీరు త్వరగా అలసిపోయినట్లు లేదా బలహీనంగా అనిపించదు. యోగాభ్యాసం ప్రారంభించినప్పుడు, అది మీ జీర్ణవ్యవస్థపై కూడా సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. మీ జీర్ణ అవయవాలకు మంచి మసాజ్ ఇచ్చే అనేక యోగాసనాలు ఉన్నాయి. ఇది రక్త ప్రసరణ, ఆక్సిజన్‌ను కూడా మెరుగుపరుస్తుంది. అటువంటి పరిస్థితిలో, ఒక వ్యక్తి మలబద్ధకం వంటి జీర్ణ సంబంధిత సమస్యలను తక్కువగా ఎదుర్కోవలసి ఉంటుంది. మీ ప్రేగు కదలిక మునుపటి కంటే మెరుగ్గా ప్రారంభమైతే, మీరు యోగాభ్యాసం నుంచి ప్రయోజనాలను పొందుతున్నారని అర్థం.

# మాటల మాంత్రికుడు పాత్రో

తెలుగు చిత్ర సీమ లో చెరగని సంతకం గణేష్ పాత్రో. సిని మాలను బట్టి, పాత్రలకు సమయోచితంగా, సందర్భాను సారంగా మాటలు రాయడంలో ఆయనకు ఆయనే సాటి. దర్శకుడి ఆలోచనలను అర్థం చేసుకుని, అందుకు అను గుణంగా సంభాషణలు రాయడం అన్నది మామూలు విషయం కాదు. అంత సులువు కానే కాదు. దర్శకుని మనోభావాలు ప్రతిబింబించేలా రచయిత సంభాషణలు రాస్తేనే సదరు సినిమా ప్రేక్షకుల ఆదరాన్ని చూర గొంటున్న దన్న మాట యదార్థం. కొందరు దర్శకులకు, కొందరు రచయితలతో కలిసి పనిచేయడం చాలా అనుకూలంగా ఉంటుంది. బహుశా, ఈ కారణంగానే చాలామంది రచయితలకు ఎక్కువ మంది దర్శకులతో పనిచేసే అవకాశం దొరకదు. కానీ, గణేష్ పాత్రోకు తన సినీ రంగ కలిసి చేసిన ప్రయాణంలో దర్శకులందరూ వైవిధ్యాన్ని కోరుకునే వారే. వెండితెర మీద తమదైన ముద్ర వేదుకున్న వారే. బాల చందర్ తో పాటు, సింగీతం శ్రీనివాసరావు, క్రాంతికుమార్ వంశీ, కోడి రామకృష్ణ, ఇంకా నేటితరం దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల ఎవరి శైలి వాళ్ళది. తెలుగు వెండితెరపై ఎవరి ప్రత్యేకత వారిది. వారు కోరుకున్న విధంగా, వారి అభిరుచులకు అనుగుణంగా సంభాషణలు రాసి మెప్పించిన ఘనత మాత్రం గణేష్ పాత్రోదే. గణేష్ పాత్రో కథలు, నాటికలు సమకాలీన పరిస్థితులకి, మధ్య తరగతి కుటుంబాలలోని మనుషుల అంతరంగాలు, సంఘర్షణలకు ప్రతి బింబాలుగా నిలుస్తాయి. అందుకే దర్శకులు నిర్మాతలు ఆయన రచనలు ఇష్ట పడ్డారు. ప్రేక్షకులు ఆదరించారు. గణేష్ పాత్రో పేరు చెప్పగానే వెంటనే గుర్తుకు వచ్చే మరో పేరు కె. బాలచందర్. పందొమ్మిది వందల డెబ్బై, ఎనభై దశకాల్లో తెలుగు తెరమీద బాలచందర్, పాత్రో కాంబినేషన్ విజయాల పరంపర కొనసాగించు కుంది. బాలచందర్ దర్శకత్వంలో వచ్చిన ప్రతి చిత్రానికి తెలుగులో గణేష్‌పాత్రోనే సంభాషణలు రాశారు. బాల చందర్ తమిళ ఆలోచనలకు అచ్చ తెలుగు మాటలను అద్దిన రచయిత గణేష్ పాత్రో. అందుకే కాబోలు బాలు, స్వప్న, జానీ, సుహాసిని, బుచ్చిబాబు, విద్య, బేబీ.. ఈ పాత్రలేవీ కూడా పరభాషా దర్శకుడు సృష్టించినవన్న భావన కలగదు. సినిమాకు స్థానికత అద్దడంలో సంభాషణలది కీలక పాత్ర. బాలచందర్ దర్శకత్వం వహించిన మరో చరిత్ర, గుప్పెడు మనసు, ఆకలి రాజ్యం, రుద్ర వీణ, ఇది కథకాదు లాంటి పలు చిత్రాలు గణేష్ పాత్రోకు మంచి పేరు తెచ్చి పెట్టాయి. దర్శకుడు కే.బాల చందర్‌తో గణేష్‌పాత్రో అనుబంధం విడదీయ రానిది. అందుకేనేమో బాలచందర్ మరణించిన రెండు వారాలకు గణేష్ పాత్రో ఆయనను అనుసరించి వెళ్లడం గమనార్హం. సీనియర్ దర్శకుడు కోడి రామకృష్ణ, గణేష్ పాత్రోల కలయికలో 40 చిత్రాలు తెరకెక్కడం విశేషం. ముఖ్యంగా భార్గవ ఆర్ట్స్ పిక్చర్స్ అధినేత దివంగత ఎస్ గోపాల్ రెడ్డికి ఆస్థాన రచయితగా గణేష్ పాత్రో వ్యవహరించారు. అలాగే, ప్రముఖ దర్శకుడు క్రాంతి



కుమార్‌తో కలసి పలు చిత్రాలకు పనిచేశారు. గణేష్‌పాత్రో స్వాతి చిత్రానికి 1983లో, రుద్రవీణ చిత్రానికి గాను 1988లో ఉత్తమ నంది అవార్డులను అందుకున్నారు. మయూరి చిత్రానికి గాను ఉత్తమ స్క్రీన్ ప్లే రచయితగా నంది అవార్డును దక్కించు కున్నారు. 2009లో ఆయన అభిమానంగా ప్రేమించే అక్కినేని నాగేశ్వరరావు పురస్కారాన్ని, 2013లో మనసు కవి ఆత్రేయ బిరుదును అందుకున్నారు. గణేష్ పాత్రో విజయ నగరం జిల్లా పార్వతీ పురంలో 1945 జూన్ 22న ఆది లక్ష్మీనారాయణ పాత్రో, సూర్యకాంతం దంపతులకు జన్మించారు. గణేష్ పాత్రో తండ్రి, పార్వతీపురం దగ్గర ఒక చిన్న గ్రామానికి కరణంగా పనిచేసేవారు. గణేష్ ప్రాథమిక విద్య అక్కడే సాగింది. పార్వతీ పురంలో ఉన్నత చదువులు చదువుతూ, నాటకాలలో నటించడం ప్రారంభిం చారు. పాఠశాల పుస్తకాలతో పాటు సాహిత్యాన్ని కూడా చదవటం ప్రారంభించారు. పీ.యూ.సి పూర్తయిన తర్వాత పై చదువులకు ఆంధ్ర విశ్వ విద్యాలయంలో చేరారు. అక్కడ విశ్వ విద్యాలయ సాంస్కృతిక సంఘానికి జాయింట్ సెక్రటరీగా నాటకాలు వ్రాయటం, వాటిని రంగస్థలంపై ప్రదర్శించడం ప్రారంభించారు. చిన్నప్పటి నుంచే నాటకాలు రాయడం, నటనపై గణేశ్ పాత్రో ఆసక్తి పెంచుకున్నారు. 'పావలా', 'కొడుకు పుట్టాల', 'ఆలోచించండి' వంటి పలు నాటకాలతో రచయితగా ప్రాచుర్యం పొందారు. ఇందులో 'కొడుకు పుట్టాల' నాటకానికి అంతర్జాతీయ పురస్కారం లభిం చింది. ఈ నాటకం పలు భాషల్లో అనువాదం కావడంతో పాటు ఆకాశవాణి, దూరదర్శన్ లలో ప్రసారమై, పాత్రో కు గుర్తింపు తెచ్చాయి. 1970 ప్రాంతంలో రచన ప్రారంభించిన గణేష్ పాత్రో అయిదేళ్ళ కాలంలో ప్రథమ శ్రేణి నాటక కర్తగా పేరు తెచ్చుకున్నారు. రచనలు చాలా తక్కువే అయినా, వ్రాసిన ప్రతి నాటిక, నాటకము రంగస్థలం మీద రక్తి కట్టి రసజ్ఞుల మెప్పు పొందింది. కథా వస్తువును పరి గ్రహించడంలో, కథనంలో, పాత్ర చిత్రణలో, సన్నివేశాల మేళవింపులో, మాటల కూర్పులో నిత్య నూతన పరిమళాన్ని వెదజల్లిన ప్రతిభాశాలి గణేష్ పాత్రో. సంఘటనల ద్వారా సమస్యను శక్తివంతంగా ఆవిష్కరించటం అయన రచనా విధానంలో ప్రత్యేకత. మృత్యుం జయుడు, తెరచి రాజు, తరంగాలు, అసుర సంధ్య నాటకాలూ, కొడుకు పుట్టాల, పావలా, లాభం, త్రివేణి, ఆగండి! కొంచెం ఆలోచించండి మొదలైన నాటికలు తెలుగు ప్రేక్షకుల అభిమానాన్ని దోచుకున్న ఉత్తమ రచనలు. 1970 నుండి 1990ల వరకు అనేక సినిమాలకు సంభాషణలు, కథను సమ కూర్చారు. 125కు పైగా చిత్రాలకు కథలు, మాటలను అందించారు. పదిహేనేళ్ళ విరామానంతరం సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాకు సంభాషణలు సమకూర్చారు. "హలో గురూ ప్రేమ కోసమేరా ఈ జీవితం"... నిర్ణయం సినిమాలో పాట రాశారు. అదే ఆయన సంభాషణలు రాసిన చివరి చిత్రం. ఆయన సినీ సంభాషణలు సమకూర్చిన చిత్రాల్లో సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, నిర్ణయం, సీతారామయ్య గారి మనవరాలు, రుద్రవీణ, తలంబ్రాలు, ప్రేమించు పెళ్ళాడు, మయూరి, మనిషికో చరిత్ర, గుప్పెడు మనసు, ఇది కథ కాదు, మాపల్లెలో గోపాలుడు ఇలా పలు హిట్ చిత్రాలు ఉన్నాయి.

# ఎరువుల వాడకంతో ఆరుద్రపురుగు కనుమరుగు

దేవతలకు, వరుణ దేవుడికి ప్రతిరూపంగా, తమకు శుభ సూచకంగా రైతులు భావించే, ఆరుద్ర పురుగులు క్రమేపీ కనుమరుగు అవుతున్నాయి.. ఆరుద్ర నక్షత్రములలో ఆరవది. రాశి చక్రములలో, "ఆరుద్ర" నక్షత్రం యొక్క నాలుగు పాదములు, "మిథున (జెమిని) రాశికి చెందుతాయి. వ్యవసాయ పనులు ప్రారంభించ దానికి, "ఆరుద్ర కార్తె" అనుకూలమైనది. ఈ కార్తెలో మాత్రమే కనబడేది ఆరుద్ర పురుగు. ఇది మొఖమల్ బట్టను చుట్టుకున్నట్లుగా ఉండి, ఎర్రగా బుర్రగా, బొద్దుగా ఉంటుంది. అందంగా ఉండే ఈ పురుగు పంటలకు ఎలాంటి హానీ చేయదు. ఏడాదికి ఒకసారి మాత్రమే ప్రత్యక్షమౌతుంది. "ఇట్టే వచ్చి, అట్టే మాయమౌతావు, ఆరుద్ర పురుగుకు మల్లే." అని తెలుగు నాట, ఒక జాతీయము మిగుల ప్రాచుర్యములో ఉంది. ఆరుద్ర పురుగును కొన్ని చోట్ల "పట్టు పురుగు" అనీ, "చందమామ పురుగు " అనీ, "లేడీ బర్డ్" అనీ, "ఇంద్రగోప పురుగు" అని కూడా అంటారు. ఇలా చాలా పేర్లను కలిగి ఉన్న ఈ పురుగు చూడటానికి అరంగుళం సైజులో ఉండి, ఎర్రని మఖ్మల్ బట్టతో చేసిన బొమ్మలాంటి పురుగులా ఉంటుంది. ముట్టుకుంటేనే – అత్తిపత్తి చెట్టు ఆకుల్లా ముడుచుకు పోయే స్వభావం ఉన్న ఈ పురుగులు నేలమీద, కొన్నిచోట్ల ఇసుక నేలల్లో, పచ్చగడ్డి కాసింత ఉన్న చోట్లలో, విరివిగా కనిపిస్తాయి. ఈ అందమైన, మెత్తనైన పురుగులు వర్షాకాలం తొలకరి వర్షాలు కురవగానే, బిల బిల మంటూ కుప్పలు కుప్పలుగా కనిపిస్తాయి. బీడువారిన నేలపై తొలకరి జల్లులు పడగానే, బిలబిలమంటూ ఆరుద్ర పురుగులు నేలపైకి వస్తాయి. అలా ఆరుద్ర పురుగులు నేలపై కనిపిస్తే ఆ సంవత్సరం వర్షాలు ఎక్కువగా కురుస్తాయనీ, రైతన్నలు వ్యవసాయం చేసుకోవచ్చని అంటారు. ఆరుద్ర పురుగులకు రైతులకు అవినాభావ సంబంధం ఉంది. వీటిని ఏ రైతు చంపడు, ఎవ్వరినీ చంపనీయడు... వ్యవసాయ పనులు మొదలు పెట్టేందుకు ఆరుద్ర కార్తె అనుకూలమైంది. ఈ కార్తెలో మాత్రమే కనబడే అరుదైన పురుగు ఆరుద్ర. అందుకే దాన్ని "ఆరుద్ర పురుగు " అంటారు. ఇవి ప్రకృతి నేస్తాలు. చూడ ముచ్చటగా ఉండే ఆరుద్ర పురుగు ఆగమనాన్ని రైతులు "శుభసూచకం"గా భావిస్తారు. ఇక వ్యవసాయం పనులు మొదటు పెట్టుకోవచ్చని ఆనందంగా పొలాలకేసి మళ్లుతారు. గ్రామాల్లో ఈ పురుగులు కనిపించాయంటే రైతులు సంతోషంతో గంతులేస్తారు. ఆరుద్ర పురుగుల దర్శనంతో, ఆ సంవత్సరం సమృద్ధిగా వర్షాలు పడుతాయని సంకేతం. చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు నిండుతాయనే ధీమా రైతుల్లో నెలకొంటుంది. ఇసుక నేలల్లో, బొరియలు



చేసుకుంటూ, అందులోనే జీవిస్తూ, తొలకరి వర్షాలకి బయటకి వస్తాయి. ఇవి నేలలోని సూక్ష్మ క్రిముల్ని పట్టి తింటూ, రైతులకి మేలు చేస్తాయి. ఇవి అలా బయటకి వచ్చినప్పుడు వర్షానికి. తడిసిన నల్లని భూమి మీద, ఆకుపచ్చని గీతల్లాంటి గడ్డి మీద ఎర్రని చుక్కలు అద్దినట్లుగా కనిపిస్తాయి. ఆ దృశ్యం ఎంతో హృద్యముగా ఉంటుంది. ఇవి మృదువుగా వుండి ముట్టుకుంటే వెల్వెట్ వస్త్రంలా మెత్తగా అనిపిస్తాయి. చూడగానే పట్టుకోవాలని అనిపించెంతగా, ముద్దుగా అందంగా కదిలే బొమ్మల్లా ఉంటాయి. పురుగులంటే భయపడే చిన్న పిల్లలు సైతం ఈ ఆరుద్ర పురుగుల్ని పట్టుకుంటారు. ముట్టుకుంటే చాలు అవి ముడుచు కుంటాయి. కొంత సేపటికి, ఏ కదలికా లేకుండా ఉంటే మెల్లగా నడవడం మొదలు పెడతాయి. అయితే ఆరుద్ర పురుగులు నెమ్మదిగా అంతరించే దశకు చేరుకుంటున్నాయి. పొలాల్లో మితిమీరిన క్రిమిసంహారక మందులు వాడకం దీనికి ముఖ్య కారణం. ఈమధ్య కాలంలో మరో ప్రమాదకరమైన ధోరణి ఛత్తీస్ గడ్ మరియు తెలుగు రాష్ట్రాల్లో చోటు చేసుకుంటున్నది. ఈ పురుగుల్ని కిలోల లెక్కన కొనే ఏజెంట్లు బయలు దేరారు. వీటి నుంచి సేకరించే నూనెను పక్షవాతం రోగులకు వాడే తైలం లోనూ, లైంగిక సామర్థ్యాన్ని పెంచే ఆయుర్వేద మందుల తయారీలోనూ వాడుతున్నారని చెపుతారు. అరబ్ దేశాలలో కూడా ఈ పురుగుల్ని వాడుతారు. మనిషి వెదజల్లుతున్న కాలుష్యం, పురుగుల మందుల వల్ల – ఊరపిచ్చుకల, మరికొన్ని జీవాల వలే, ఇవి కూడా కనిపించకుండా పోయే పరిస్థితులు నెలకొన్నాయి.

# మత్తు పదార్థాలకు యువత దూరం ఉండాలి







## సీఐ అబ్జాలుద్దీన్

**బెల్లంపల్లి,జూన్ 22(సూర్యరేఖ)**యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని రూరల్ సిఐ అబ్జలుద్దీన్ సూచించారు.బెల్లంపల్లిలోని టిఎస్ ఆర్ జెసి బాయ్స్ పాఠశాల,కళాశాలలో మత్తుపదార్థాల వినియోగంపై జరిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. తల్లిదండ్రులు పిల్లలను మత్తు పదార్థాలకు బానిస కాకుండా గమనిస్తూ ఉండాలన్నారు.మత్తు పదార్థాలు సేవించడం విక్రయించడం చట్టరీత్యా నేరమన్నారు.వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మడం సరఫరా చేయడం ఇలాంటి సమాచారం ఏమైనా ఉంటే పోలీస్ వారికి సమాచారం అందించాలని, అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రైటాన్ ఎస్ఐ పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరం





మందుముల పరమేశ్వర్‌రెడ్డి

**ఉప్పల్,జూన్ 22(సూర్యరేఖ)** సీఎంఆర్ఎఫ్ పేద,మధ్యతరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు.ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కర్రోళ్ల బాల కృష్ణ రూ.1.40 లక్షలు,రావుల కిష్టమ్మ రూ.60 వేలు,సక్కుబాయి రూ.60 వేలు, ప్రియాంక రుద్రాజు రూ.42 వేలు, నీరజ క్రైమా రూ.45 వేలు చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈగ ఆంజనేయులు ముదిరాజ్,ఆగం రెడ్డి,తుమ్మల దేవిరెడ్డి లూకాస్,కప్పర సాయికిరణ్ గౌడ్ అమరేశ్వరి కిరణ్ గౌడ్,ఎస్ వి.కిట్టు,బాలయ్య బాబు మహేందర్ ముదిరాజ్,రాజునాయక్, ధర్మేందర్ నాయక్,సుజీత్ రెడ్డి, శ్రీరాములు అన్నపు రెడ్డి వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మహా చండీయాగంలో పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు





**ఉప్పల్,జూన్ 22(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదివారం జరిగిన మహా చండీయాగంలో ప్రత్యేక పూజలు చేశారు.ఉప్పల్ లోని బీరప్పగడ్డకు చెందిన సల్ల రాజిరెడ్డి నివాసంలో మహా చండి యాగం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పరమేశ్వ ర్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిక్కు మల అంజయ్య గుప్తా,బజారు జగన్నాథ్ గౌడ్, చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి,వాకిటి బుచ్చి రెడ్డి,తెల్కల మోహన్ రెడ్డి,ఆగంరెడ్డి,సల్లా ప్రభాకర్ రెడ్డి,వాకిటి జనార్ధన్ రెడ్డి,పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం..

**ఉప్పల్,జూన్22(సూర్యరేఖ)** శాఖపరమైన విద్యుత్ మరమ్మతుల కారణంగా ఈనెల 23వ తేదీ సోమవారం ఉప్పల్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఉప్పల్ సెక్షన్ విద్యుత్ శాఖ ఏఈ నిఖిల్ తెలిపారు.బ్యాంక్ కాలనీ ఫీడర్ లో ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 1 వరకు జహీద్ నగర్,పిస్తాహౌసా బ్యాక్ లేన్,బ్యాంక్ కాలనీ,ప్రశాంత్ నగర్,బీరప్పగడ్డ పరిసర ప్రాంతాలలో విద్యుత్ ఉండదన్నారు.ఆదర్శ్ నగర్ ఫీడర్ లీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 గంటల వరకు సాయిరామ్ నగర్,ఆదర్శ్ నగర్,వెంకటేశ్వర కాలనీ,ఆనంద్ నగర్,మాక్ డోవెల్ కాలనీ,న్యూ హేమానగర్,పద్మావతికాలనీ,వెస్ట్ బాలాజీ హిల్స్ విద్యుత్ ఉండదన్నారు.విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ విజ్ఞప్తి చేశారు.




## శ్రీమార్కండేయ భవనం ట్రస్ట్ నూతన కార్యవర్గాన్ని ఘనంగా సత్కరించిన శ్రీమార్కండేయ వ్యాయామశాల శిక్షకుల బృందం..



**నాంపల్లి,హైద్రాబాద్,జూన్ 22(సూర్యరేఖ)** కార్వాన్ ప్రాంతంలోని శ్రీమార్కండేయ భవనం ట్రస్ట్ నూతన అధ్యక్షులు చెన్న చంద్రయ్య,కార్యదర్శి సుప్పల హరిదాస్,లను మార్కండేయ భవనం ప్రాంగణంలో శ్రీమార్కండేయ వ్యాయామశాల శిక్షకులు ఉత్తరపల్లి దయానంద్ శిష్య బృందంతో మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలుపడం జరిగింది.ఈ సమావేశంలో కార్వాన్ పద్మశాలి సంఘం అధ్యక్షులు ఉత్తరపల్లి కృష్ణ,శ్రీమార్కండేయ భవనం ట్రస్ట్ సభ్యులు,శ్రీశివ మార్కండేయ స్వామి దేవాలయం ట్రస్ట్ సభ్యులు,పద్మశాలి సంఘం సభ్యులు,పద్మశాలి యువజన సంఘం సభ్యులు,మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.


## ఘనంగా బీజేపీ డైనమిక్ లీడర్ శివకుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు..



**నాంపల్లి,హైద్రాబాద్,జూన్ 22(సూర్యరేఖ)**భారతీయ జనతా పార్టీ సినీయర్ డైనమిక్ లీడర్,కార్వాన్ కన్వీనర్ శివ కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు జియాగూడ డివిజన్ భాజపా అభివృద్ధి కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు.భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్లా మాజీ అధ్యక్షులు పాండుయాదవ్,డైనమిక్ లీడర్,కార్వాన్ కన్వీనర్ శివకుమార్ యాదవ్,ను మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం శాలువాతో సత్కరించి స్వీట్లు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శివకుమార్ యాదవ్ దినదినాభివృద్ధి చెందాలని. పార్టీలో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీకాంత్ కురుతే,డిజ్వర్ సింగ్, డి.శ్రీనివాస్,ధర్పల్లి నరసింహ్మ,జగదీష్ యాదవ్,కట్ట నర్సింగ్,సుభాష్ వాగ్ మారె యాదగిరి లక్ష్మినారాయణ,సుదర్శన్, రమేష్ చౌక్లే,తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొని ఆశీర్వదించారు.

## నేడు హబ్సిగూడ సెక్షన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం..

విద్యుత్ శాఖ హబ్సిగూడ ఏఈ వి.గణేష్




**ఉప్పల్,జూన్ 22 (సూర్యరేఖ)** శాఖపరమైన మరమ్మత్తులు మానుసూన్ దృష్టిలో పెట్టుకొని ఈనెల 23వ తేదీ సోమవారం 11 కెవి హెచ్ఎంటి నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు హబ్సిగూడ విద్యుత్ శాఖ ఏ.ఈ.వి.గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఆ సమయంలో హెచ్ఎంటి నగర్ స్ట్రీట్ నెంబర్ 1 నుండి 12 వరకు,బాపూజీనగర్ మెయిన్ రోడ్,సరస్వతి కాలనీ, హైకోర్టుకాలనీ,ఉప్పల్ సెక్షన్ ఇందిరా నగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. 11 కెవి సైంటిస్ట్ కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏ.ఈ. వివరించారు.ఆ సమయంలో సైంటిస్ట్ కాలనీ,జహీర్ నగర్ నాగేంద్ర నగర్,ఐఐసిటి క్వార్టర్స్,హబ్సిగూడ మెయిన్ రోడ్,హబ్సిగూడ సిగ్నల్స్ నుండి ఎన్జీఆర్ఐ మెట్రో స్టేషన్ వరకు విద్యుత్ సరఫరా ఉండదని వెల్లడించారు.అలాగే 11 కెవి ఎన్జీఆర్ఐ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండున్నర గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు.విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ గణేష్ విజ్ఞప్తి చేశారు.

# కురుమ సంఘం భవన నిర్మాణానికి కృషి చేస్తా





### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,జూన్ 22 (సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ బీరప్పగడ్డలోని బీరప్ప దేవాలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న కురుమ సంఘం భవనానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం నిర్మాణం వద్ద జరిగిన పూజ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి పాల్గొన్నారు. నిర్మాణానికి సంబంధించిన పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షులు చిందాం వెంకటేష్,కురుమ సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చండి అమ్మవారి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలి





**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,జూన్22(సూర్యరేఖ)**చిల్కానగర్ డివిజన్ లోని బీరప్పగడ్డలో నివసించే ఉప్పల్ పుర ప్రముఖులు సల్ల రాజిరెడ్డి దంపతులు కుటుంబ సమేతంగా వారి నివాసంలో అమ్మవారి చండీ హెూమం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రత్యేక పూజ కార్యక్రమంలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,లు పాల్గొన్నారు. అనంతరం సల్ల రాజిరెడ్డి,ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,లను శాలువాతో సత్కరించి వేద పండితులు చండీ అమ్మవారి ఆశీస్సులు వారిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ పుర ప్రముఖులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మాలల అభ్యున్నతికి నా వంతు కృషి చేస్తా





**మాలల సంక్షేమ సంఘం మొదటి అంతస్తు భవనాన్ని నిర్మిస్తాం..**

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,జూన్22(సూర్యరేఖ)** చిలుకానగర్ మాల సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. చిల్కానగర్ డివిజన్ మాల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని అభినందిస్తూ ప్రమాణ స్వీకార మహెూత్సవంలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...మాల సంఘం అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దివంగత ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఆయన బాటలో నడుస్తూ ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ...ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో మాల సంక్షేమ సంఘం మొదటి అంతస్తు భవనాన్ని వీలైనంత త్వరలో పూర్తి చేస్తానని,భవనానికి మంచినీళ్ళ సదుపాయం, సంఘం భవనానికి అడ్డుగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ ని తొలగించే ఏర్పాటు,సంఘం భవనంలో నూతన టాయిలెట్స్ ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూతన మాల సంఘం అధ్యక్షులు మాస శేఖర్, ప్రధాన కార్యదర్శి మంచినీళ్ల శ్రీనివాస్ నూతన కార్యవర్గ సభ్యులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కీ"శే"పోట్ట శ్రీనివాస్ యాదవ్ జయంతి సందర్భంగా సాయి భోజన్ పంపిణీ..

**బెల్లంపల్లి,జూన్ 22 (సూర్యరేఖ)** బెల్లంపల్లిలో బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి వాస్తవ్యులు కీ"శే"పొట్ట శ్రీనివాస్ యాదవ్ జయంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యుల సహకారంతో ఆదివారం మధ్యాహ్నం సాయిభోజన్ అన్నదానం పంచినట్లు సనాతన ధర్మ బాయిజమ్మ సాయిభక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు చోట్ల యాచకులకు,మానసిక వికలాంగులకు,వృద్ధులకు, అనాథలకు,రోగులకు,పేదవారికి,అన్నార్తులకు అన్నదానం చేశారు. సేవా ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం సేవే లక్ష్యం సేవే మార్గంగా,మానవసేవే మాధవసేవ అనే ఉద్దేశంతో ట్రస్ట్ కొనసాగుతుందని త్రవిద్య,శ్రవిద్య, త్రయాక్షర్ తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో సేవా ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్ సభ్యులు,సేవకులు పాల్గొన్నారు.



## ఆపదలో మేమున్నామంటూ చిన్ననాటి స్నేహితులు..



**శివంపేట,జూన్ 22 (సూర్యరేఖ)** చిన్ననాటి స్నేహితురాలికి ఆర్థిక సహాయం చేసిన గోమారం జిల్లా పరిషత్ హైస్కూల్ లో 2011-2012 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న మిత్రులు. వివరాల్లోకి వెళితే పెద్దగొట్టిముక్ల గ్రామానికి చెందిన వడ్ల మాధవిని హైదరాబాద్ మియాపూర్ ప్రాంతానికి చెందిన వడ్ల యాదగిరితో 2013లో వివాహం జరిగింది. వారికి సంతానం ఇద్దరు ఆడ పిల్లలు వీరి అనోన్య దాంపత్య జీవితం చాలా సాఫీగా కొనసాగుతున్న క్రమంలో విధి వక్రీకరించి వివిధ కారణాల వల్ల యాదగిరి మరణించారు. ఆపటినుండి మాధవి,ఇద్దరు పిల్లలు జీవనం కొనసాగటానికి చాలా ఇబ్బందికర సమస్యలు ఎదురు కొన్నది. ఇద్దరు పిల్లలను తీసుకోని పుట్టింటికి పెద్దగొట్టిముక్ల గ్రామానికి తిరిగి వచ్చి కూలీ నాలి పనులు చేస్తూ పిల్లలను చదివిస్తూ జీవితం దుర్భరమైన పరిస్థితి లలో ఎదురుకొంటున్న తరుణంలో చిన్ననాటి మిత్రులు ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకొని,విశాల హృదయంతో ఆలోచించి రూ:40వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...మిత్రులు చేసిన సహాయం నేను,నా పిల్లలు జీవితంలో మర్చిపోమని,ఆపదలో మేమున్నామంటూ మాకు గుండె ధైర్యం ఇచ్చారని సందర్భంగా ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్న నాటి మిత్రులు కుంట నగేష్,ఏనుగు ఎల్లారెడ్డి, తాటి సాయికిరణ్,కుమ్మరి నాగరాజు గుండ లక్ష్మణ్, కుమ్మరి ఆంజనేయులు,కుక్కల శ్రీకాంత్,కుమ్మరి అనిల్ మన్నే ప్రశాంత్,గుండ రమేష్,గుండ శ్రీకాంత్,గోరకంటి స్వామి మన్మధరెడ్డి,జిట్టా శ్రీకాంత్ పోతగాళ్ళ నరేష్,నీరుడి శ్రీకాంత్,చెంది శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడ్డ వారికి పదవులు ఇవ్వాలి..

**ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు ఐలేని సందీప్ కుమార్**



**కామారెడ్డి,జూన్22(సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ వారికే పదవులు ఇవ్వాలని ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు ఐరేని సందీప్ కుమార్ టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు వినతిపత్రం అందించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ నివాసంలో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని కలిసి వినతిపత్రం అందజేశారు కొత్తగా పార్టీలోకి వచ్చి లాబీయింగ్ చేసి పదవులు తెచ్చుకునే వాళ్ళు అధికారంలో ఉన్నంతసేపే పార్టీలో ఉంటారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు దాటిందని,అయినా కాంగ్రెస్ కార్యకర్తలు ఆవేదన ఉందని తెలిపారు పార్టీ కోసం కష్టపడ్డ వారికి పార్టీ పదవులు నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని సందీప్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ ఇళ్లలో కూడా నిరుపేద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మొదటి ప్రాధాన్య ఇవ్వాలని మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన వారికి మాత్రమే పార్టీ పదవులు వస్తాయని,అర్హత ఉన్నవాళ్లను పార్టీ పదవుల కొరకు అప్లికేషన్ పెట్టుకున్నామని తెలిపారు. కావున మొదటి ప్రాధాన్యత పార్టీ కష్టకాలంలో ఉన్నవారికి ఇచ్చి పార్టీని బలోపేతం చేసే వారికి అవకాశాలు కల్పించాలని ఆయన కోరారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్ఎస్ యుఐ విద్యార్థి నాయకుడిగా ఉన్న నాపై వ్యక్తిగత దాడులకు దిగిన,కేసులు పెట్టిన అక్రమ అరెస్టులు చేసిన నేను వెనుకడుగు వేయలేదని తెలిపారు. ఇప్పటికైనా ప్రతి ఒక్కరిని కలుపుకొని పోయి వ్యక్తిత్వం కలిగి ఉండి పార్టీకి అధిష్టానం ఆదేశాలకు కట్టుబడి ఉండి పార్టీని ముందుకు తీసుకెళ్లే వారికి మాత్రమే పదవులు ఇవ్వాలని కోరారు. స్థానిక ఎన్నికల్లో అవకాశాలు కల్పించాలని ఆయన మహేష్ కుమార్ గౌడ్ కు విజ్ఞప్తి చేశారు టీపీసీసీ రాష్ట్ర కార్యవర్గంలో కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన ఒకే సామాజిక వర్గానికి చెందిన ఇద్దరికీ పదవి ఇవ్వడంపై ఇతర సామాజిక వర్గా నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇదేనా సామాజిక న్యాయం అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మంచినీటిలో డ్రైనేజీ నీరు కలవకుండా చర్యలు తీసుకోవాలి





మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్

**ఉప్పల్,జూన్22(సూర్యరేఖ)** మల్లాపూర్ 5వ డివిజన్ పరిధి బాబానగర్ లో మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ అధికారులతో కలిసి పర్యటించారు. బాబానగర్ లో డ్రైనేజీ పొంగిపొర్లి మంచినీటి నల్లాల్లో కలుషిత నీరు సరఫరా జరుగుతున్నదని స్థానిక ప్రజలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన ఆదివారం బాబానగర్ లో పర్యటించి సమస్యను అడిగి తెలుసుకున్నారు.మంచి నీటి నల్లాల్లో డ్రైనేజ్ మురుగునీరు కలువకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఏఈ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన జలమండలి ఏఈ డ్రైనేజీ నీరు మంచినీటిలో కలవకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో మల్లాపూర్ డివిజన్ మైనార్టీ అధ్యక్షులు పసీయుద్దిన్,మల్లాపూర్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మనోహర్,బస్తీ వాసులు మనోజ్ కుమార్, రాజేష్ ప్రశాంత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పారామంలో అలరించిన కూచిపూడి నృత్యహేళ





**ఉప్పల్,జూన్ 22 (సూర్యరేఖ)**ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం సాయంత్రం శ్రీలక్ష్మి శాంకరి శిష్య బృందంచే "కూచిపూడి నృత్య హేళ" నిర్వహించారు.అంబ పరాకు వినాయక కౌతం,జతిస్వరం,బొమ్మ బొమ్మ, హనుమతే నమో నమో,శివాష్టకం,చక్కని తల్లికి, ఆనంద తాండవమాడే,మండూక శబ్దం తరంగం, హిందోళ తిల్లాన,మంగళం అంశాలను కళాకారులూ ఆరిన అనఘా మనస్విని ప్రశంస సహస్ర లిఖిత శరణ్య అనైటా సువిజ్ఞ,నందన వర్షిణి,అనన్య ప్రవస్తి మొదలైన వారు ప్రదర్శించారు.ప్రముఖ నాట్య గురువులు పద్మకల్యాణ్ ముఖ్యఅతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

# రాజీవ్ కాంప్లెక్స్ లో షట్టర్లను రీఓపెనింగ్ చేయించిన కాంగ్రెస్ నాయకులు





**బెల్లంపల్లి,జూన్22(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన రాజీవ్ కాంప్లెక్స్ లోని బార్బర్ షాప్ లకు సంబంధించిన మూడు షాపులు,హనుమాన్ దస్తి 33వ వార్డు ప్రజలకు న్యాయం చేయాలని బండి రాము కాంగ్రెస్ నాయకులు ( 2,3,4)వాటిని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్,ముచ్చర్ల మల్లయ్య, పట్టణ అధ్యక్షులు బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందరికీ ప్రత్యేకంగా విన్నవించి వారి పరిస్థితిని తెలియపరచడం ద్వారా,కొత్తగా అగ్రిమెంట్ రాయించుకుని పునః ప్రారంభం చేయించడం జరిగింది.33వ వార్డులో ఈ మూడు కుటుంబాలకి న్యాయం జరిగిందని భావిస్తూ. దీనికి పూర్తి మద్దతు తెలిపి సహకరించిన ఎమ్మెల్యే ముచ్చర్ల మల్లయ్య, చిలుముల శంకర్ మల్లారపు చిన్నరాజం,బండి ప్రభాకర్ కంకటి శ్రీనివాస్,రొడ్డ శ్యామ్,భూపెల్లి రాజేశ్వర్ లకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అఖిల భారత పద్మశాలి సంఘం 104వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు..



**నాంపల్లి,హైద్రాబాద్,జూన్ 22 (సూర్యరేఖ)** కార్వాన్ మార్కండేయ భవనంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అఖిల భారత పద్మశాలి సంఘం 104వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ. 1921వ సంవత్సరం పుల్లంపేట కడప జిల్లాలో స్వర్గీయ నూకల వెంకటసుబ్బయ్య ఫౌండర్ గా ఏర్పడ్డ అఖిలభారత పద్మశాలి సంఘంగా ఏర్పడిందన్నారు. దేశవ్యాప్తంగా 17 రాష్ట్రాలలో అఖిల భారత పద్మశాలి సంఘానికి అనుబంధంగా ఉంటూ వెంకటసుబ్బయ్య చూపిన బాటలో నడుస్తూ పద్మశాలీల అభివృద్ధి కోసం ఐక్యంగా ఉండడం జరుగుతుందన్నారు.ఎన్నో సామాజిక,రాజకీయ ఆర్థిక పరంగా దేశవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు జరుపుకుంటూ,ప్రస్తుత అధ్యక్షులు 18వ అఖిలభాత పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా కందగట్ల స్వామి ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కండేయ బౌండ్ ట్రస్ట్ అధ్యక్షులు చెన్న చంద్రయ్య,ప్ర.కార్యదర్శి సుప్పాల హరిదాస్ సభ్యులు భాస పండరి,పద్మశాలి సంఘం అధ్యక్షులు ఉత్తరపల్లి కృష్ణ,అడ్వైజర్ గుండుగోపాల్,మోహన్,సభ్యులు నామానీ రాజు,చిత్రాల చంద్రశేఖర్ గోపాల్,జల్ద జితేందర్,మహిళా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధిరాల లావణ్య,రఘునాథ్,క్రాంతి,ఉత్తర పల్లి దయానంద్,ఉదయ్,సాయి ఫాల్గున్,పండరి వినయ్,అంబటి సంతోష్,ముదిగొండ నర్సింగ్,వర్కాల శ్రీనివాస్,దాసరి మధుసూదన్,ఒగ్గు రాంప్రసాద్,వెల్దండి వరుణ్,తదితరులు పాల్గొన్నారు

## ఈ నెల 24 న మెదక్ జిల్లా రాష్ట ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ రాక..

డిబిఎఫ్



**నిజాంపేట,జూన్22(సూర్యరేఖ)** ఈ నెల 24న మెదక్ జిల్లాలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పర్యటిస్తున్నారని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్,డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి హన్మకొండ దయాసాగర్,లు తెలిపారు.24 మధ్యాహ్నం 2 గంటలకు మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అట్రాసిటీ ఎస్సీ,ఎస్టీల సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించనున్నందున బాధితులు తమ సమస్యల పై పిర్యాదులు చేయాలన్నారు.జిల్లాలోని అట్రాసిటీ కేసులు, ఎస్సీ,ఎస్టీల సమస్యల పరిష్కారంకు కమిషన్ ను సంప్రదించి ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఎప్పటికైనా తెలంగాణకు కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష ..

స్థానిక ఎన్నికలలో బీఆర్ఎస్ సత్తా చాటుతాం..
బీఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు బజార్ రంజిత్ గౌడ్..



**నిజాంపేట,జూన్22 (సూర్యరేఖ)** తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టును అతి తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో కట్టి ప్రపంచ స్థాయిలో తెలంగాణకు గుర్తింపు తెచ్చిన ప్రాజెక్టు అని,కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నాయ కులు తప్పుడు ప్రచారం చేసి కేసీఆర్ పేరు ప్రతి ష్టలను దెబ్బతినే విధంగా చేశారని బీఆర్ఎస్వి మెద క్ నియోజకవర్గ అధ్యక్షు డు బజార్ రంజిత్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టుపై కమిషన్ వేసి కేసీఆర్ ను విచారణ పేరుతో వేధించడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి18 నెలలుపై గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో తీవ్రంగా విఫలమైందని పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అనేక హామీలను అమలుపరిచి తెలంగాణ అభివృద్ధి ధ్యేయంగా పని చేసిందని,కెసిఆర్ నాయకత్వంలో ప్రతి ఇంటికి లబ్ధి చేరే విధంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకుల పై కుట్రలు,కుతంత్రాలతో కేసులు నమోదు చేస్తూ తెలంగాణ ప్రజలకు చేసిన హామీలను,ఇచ్చిన వాగ్దానాలను విస్మరించిదని ఆరోపించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గాలను ఎదుర్కొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుడిల పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని పూర్వ వైభవం తీసుకురావాలని పిలుపునిచ్చా రు.ఎప్పటికైనా తెలంగాణకు కెసిఆర్ పాలనే శ్రీరామరక్ష అని బజార్ రంజిత్ గౌడ్, పేర్కొన్నారు.

## టీ20 ప్రపంచ కప్ 2026కు ఆర్హత సాధించిన కెనడా..

టీ20 ప్రపంచ కప్ 2026కు కెనడా జట్టు ఆర్హత సాధించింది. శనివారం కింగ్ సిటీ వేదికగా జరిగిన అమెరికాస్ క్వాలిఫైయర్‌లో బహామాస్‌పై 7 వికెట్ల తేడాతో విజయం సాధించిన కెనడా.. వరల్డ్‌కప్ బెర్త్‌ను ఖారారు చేసుకుంది. పొట్టి ప్రపంపకప్‌నకు కెనడా క్వాలిఫై కావడం ఇదే రెండో సారి. అమెరికాస్ క్వాలిఫైయర్‌లో భాగంగా ఇప్పటివరకు ఆడిన 5 మ్యాచ్‌లోనూ విజయం సాధించిన కెనడా.. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన బహామాస్ కేవలం 57 పరుగులకే ఆలౌటైంది. కెనడా బౌలర్లలో కలీం సానా, శివమ్ శర్మ తలా మూడు వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి పతనాన్ని శాసించగా.. అన్ష్ పటేల్ రెండు వికెట్లు సాధించారు. అనంతరం 58 పరుగుల లక్ష్యాన్ని కెనడా కేవలం 5.3 ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయి చేధించింది. కెనడా బ్యాటర్లలో దిల్‌ప్రీత్ బజ్వా(36) ఆజేయంగా నిలిచి మ్యాచ్‌ను ముగించాడు.

**13వ జట్టుగా..**

2026 టీ 20 వరల్డ్ కప్‌లో 20 జట్లు బరిలోకి దిగనున్నాయి. ఈ మెగా టోర్నీ కోసం ఐసీసీ ఇప్పటికే 12 జట్లకు నేరుగా అర్హత కల్పించింది. ఆతిథ్య దేశ హోదాలో భారత్, శ్రీలంక క్వాలిఫై కాగా.. టీ20 వరల్డ్‌కప్-2024 టాప్-8లో నిలిచిన జట్లు ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇంగ్లాండ్, అఫ్గానిస్తాన్, దక్షిణాఫ్రికా, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా, వెస్టిండీస్ నేరుగా ఆర్హత సాధించాయి.

# ప్రైవేట్ విద్యాసంస్థల ఇష్టారాజ్యం

**వ్యాపార సంస్థలుగా మారిన ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలు..**
**విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు కొత్మీర్కర్ వినయ్ కుమార్**



**కామారెడ్డి,జూన్22(సూర్యరేఖ)** ప్రైవేట్ విద్యాసంస్థలు,ఇష్టారాజ్యంగా కొనసాగుతున్నాయని జిల్లా అధ్యక్షుడు కొత్మీర్కర్ వినయ్ కుమార్ ఆరోపించారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం విద్యార్థి సేన ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థి సేన నాయకుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కొత్మీర్కర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ...ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థుల తల్లిదండ్రులపై భారీ ఆర్థిక భారం మోపుతున్నారని తీవ్రంగా విమర్శించారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు బలవంతంగా పుస్తకాలు యూనిఫారాలు స్టేషనరీ వస్తువులు తమ సరఫరాదారుల నుంచి కొనుగోలు చేయించేందుకు తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తున్నాయని తెలిపారు. ప్రవేశ రుసుములు వార్షిక ఫీజులు,యాక్టివిటీ ఫీజులు ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలు తదితర వివిధ పేర్లలో వేలాది రూపాయల వసూలు చేయడం వల్ల మధ్యతరగతి పేద కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక సమస్యలతోనూ విద్య నుండి దూరమవుతున్నారని పేర్కొన్నారు. పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కూడా లేవని,పిల్లల కోసం ప్లేగ్రౌండ్,శుభ్రత,మౌలిక సౌకర్యాలు లేకుండా నడుస్తున్నట్టు పేర్కొన్నారు. కొన్ని పాఠశాలలు ప్రభుత్వం నుండి ఎటువంటి గుర్తింపులు లేకుండా అక్రమంగా నడుస్తున్నాయని ఇది విద్యా ప్రమాణాలు,పిల్లల భవిష్యత్తును ముప్పులో పెట్టుతోందని హెచ్చరించారు. విద్యాశాఖ అధికారులు జిల్లా విద్యాధికారి (డీఈవో)వెంటనే స్పందించి ఈ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి సేన తరుపున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సేన నాయకులు మధు గుమ్మల అమన్, ఇక్క శ్రీనివాస్,కరణ్,శ్రీకాంత్, సురేష్ ప్రవీణ్ అనిల్ బెనిన్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీతారామచంద్రుల విగ్రహ ప్రతిష్ట





నూతన విగ్రహాలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేసిన కురాకుల వరలక్ష్మిశ్రీరాములు దంపతులు..

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్ 22(సూర్యరేఖ)** ఎల్లంపేట పురపాలక సంఘం పరిధిలోని రాజబొల్లారం గ్రామంలో ఆదివారం సీతారామ చంద్రుల ఆలయ నాల్గవ వార్షికోత్సవాన్ని ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు.ప్రతి సంవత్సరం నిర్వహించే కళ్యాణ మహోత్సవంలో సీతారామచంద్రుల విగ్రహాలను మరొక ఆలయం నుంచి తీసుకు వచ్చి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించేవారు. ఇది గ్రహించిన గ్రామానికి చెందిన కురాకుల వరలక్ష్మి శ్రీరాములు దంపతులు గ్రామంలోని ఆలయంలో సీతారామచంద్రుల నూతన విగ్రహాలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ ప్రజల ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గ శాసనసభ్యులు చామకుర మల్లారెడ్డి పాల్గొని సీతారామచంద్రులను దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీ ఏడుగుడుల పోచమ్మ దేవాలయంలో ఆశాడం బోనాల సన్నాహక సమావేశం





**నాంపల్లి,హైద్రాబాద్,జూన్ 22 (సూర్యరేఖ)** నాంపల్లి నియోజకవర్గంలోని పటేల్ చమన్ ప్రాంతంలో గల శ్రీఏడుగుడుల పోచమ్మ దేవాలయంలో రానున్న ఆశాడం బోనాల ఉత్సవానికి సంబంధించిన ఏర్పాట్లపై ముఖ్య సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా శ్రీఏడుగుడుల పోచమ్మ ఆలయ చెర్మన్ సీహెచ్.ఆనంద్ కుమార్ గౌడ్ అతిధులుగా ప్రధాన కార్యదర్శి ప్రదీప్ అగర్వాల్ లు హాజరైనారు.ఈ సందర్భముగా మాట్లాడుతూ. శ్రీఏడుగుడుల పోచమ్మ దేవాలయంలో నిర్వహించు ఆశాడం బోనాల ఉత్సవానికి తగు సూచనలు సలహాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు,కమిటీ సభ్యులు బస్తీ అధ్యక్షులు, బస్తీ కమిటి కార్యదర్శులు ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నేతలు



**కామారెడ్డి,జూన్ 22(సూర్యరేఖ)** నిజామాబాద్ పట్టణంలో జరిగే పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు వెళ్తూన్న టీపీసీసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలు స్వాగతం పలికారు.కామారెడ్డి పట్టణంలోని షబ్బీర్ అలీ నివాసంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ నియోజకవర్గ ముఖ్యనాయకులతో అల్పాహార విందులో పాల్గొని స్థానిక ఎన్నికల కోసం పార్టీ బలోపేతం గురించి దిశా నిర్దేశం చేశారు.కాంగ్రెస్ నాయకులు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్, తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్,కేటీఆర్ జైలుకెళ్లడం ఖాయం..


**టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ**



**కామారెడ్డి,జూన్22(సూర్యరేఖ)**భారత రాష్ట్ర సమితి అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్,కెసిఆర్ తనయుడు కేటీఆర్ జైలుకెళ్లడం ఖాయమని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.నిజామాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీతో కలిసి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...స్థానిక సంస్థల ఎన్నికలపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని,మంత్రివర్గంలో చర్చించిన తరువాతనే షెడ్యూల్ పై తృతీయ నిర్ణయం వెలువడుతుందని స్పష్టం చేశారు.అలాగే కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా భరసా ప్రభుత్వం కోట్ల ప్రజాధనాన్ని నీళ్లలో పోసిందని ఆరోపిస్తూ ఆర్థిక దుర్వినియోగంపై తీవ్ర విమర్శలు చేశారు తాము బానకాచెర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణ హక్కుల కోసం వెనక్కి తగ్గామని,ఈ అంశంపై అఖిలపక్షం సమావేశం జరిగినప్పటికీ బారాసానేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.ఇంకా రాజకీయ నేతలు సినీ తారలు,జడ్జిల ఫోన్లను ఫోన్ టాపింగ్ చేసిన నీచమైన చరిత్ర బారాస పార్టీ దాని మండిపడ్డారు 2022 నుంచి 650 మంది కాంగ్రెస్ నాయకుల ఫోన్లు టాప్ చేయబడ్డాయని,ఈ విషయంలో సీట్ ముందు సాక్షిగా వాంగ్మూలం ఇచ్చానని కెసిఆర్,కేటీఆర్ సిగ్గుతో తలదించుకోవాలని ఈ వ్యవహారంలో భాగమైన ప్రతి ఒక్కరు జైలుకు వెళ్లక తప్పదని ఆయన అన్నారు అలాగే నిజామాబాద్ జిల్లా జర్నలిస్టులకు నివాస యోగంగా ఉన్న ప్రాంతంలోని నూటికి నూరు శాతం ఇళ్ల స్థలాలు ఇస్తామని టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

## ఎప్పటికైనా తెలంగాణకు కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష..

**గున్నాల రంగారెడ్డి**



**నాంపల్లి,హైద్రాబాద్,జూన్22(సూర్యరేఖ)**తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టును అనుకున్న సమయానికి,తక్కువ ఖర్చుతో కట్టి ప్రపంచ స్థాయిలో తెలంగాణకు గుర్తింపు తెచ్చిన ప్రాజెక్టు అని బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం సీనియర్ నాయకులు గున్నాల రంగారెడ్డి అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేసి కేసీఆర్ పేరు ప్రతిష్టలను దెబ్బతినే విధంగా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గున్నాల రంగారెడ్డి మాట్లాడుతూ...తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టుపై కమిషన్ వేసి కేసీఆర్ ను విచారణ పేరుతో వేధించడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి18 నెలలు గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో తీవ్రంగా విఫలమైందని పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అనేక హామీలను అమలుపరిచి తెలంగాణ అభివృద్ధి ధ్యేయంగా పని చేసిందని తెలిపారు.కెసిఆర్ నాయకత్వంలో ప్రతి ఇంటికి లబ్ధి చేరే విధంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకుల పై కుట్రలు,కుతంత్రాలతో కేసులు నమోదు చేస్తూ తెలంగాణ ప్రజలకు చేసిన హామీలను,ఇచ్చిన వాగ్దానాలను విస్మరించిదని ఆరోపించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గాలను ఎదుర్కొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుడిల పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని పూర్వ వైభవం తీసుకు రావాలని పిలుపునిచ్చారు.ఎప్పటికైనా తెలంగాణకు కెసిఆర్ పాలనే శ్రీరామరక్ష అని గున్నాల రంగారెడ్డి పేర్కొన్నారు.

# ఆరోగ్యమైన జీవితం యోగాతోనే సాధ్యం







**యోగ గురువు ఇందూర్ నరేష్ గౌడ్..**

**నిజాంపేట,జూన్22(సూర్యరేఖ)** ప్రతిరోజు యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని యోగా గురువు ఇందూరి నరేష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా నిజాంపేట మండల కేంద్రంలోని ఆరోగ్యమే మహాభాగ్యం వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగా శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతిరోజు యోగా చేయడం వల్ల శారీరకంగా మానసికంగా దృఢంగా మార్చే దివ్య ఔషధమే యోగా అన్నారు. ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప వరం యోగా అని రోజు యోగా చేయడంవల్ల మానసిక ప్రశాంతశారీరక దృఢత్వం ఏకాగ్రత పెరుగుతాయన్నారు. యోగ అనంతరం హెర్బల్ ప్రోడక్ట్ టీని వాకర్ అసోసియేషన్ సభ్యులకు అందించారు. ఈ రోజుల్లో బీపీ,షుగర్,థైరాయిడ్, తదితర వ్యాధులతో బాధపడుతున్న వారికి హెర్బల్ న్యూట్రిషన్ సెంటర్ అందుబాటులో ఉందని హెర్బల్ న్యూట్రిషన్ సెంటర్ వ్యవస్థాపకులు సత్యనారాయణ అన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి మంచి ఔషధాలను అందిస్తామని తెలిపారు. అలాగే గుడ్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో వాకర్ అసోసియేషన్ సభ్యులకు అంబలిని అందించారు. ప్రతి ఆదివారం ఓపెన్ జిమ్ ఆరోగ్యకరమైన న్యాచురల్ ఫుడ్స్ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యమే మహాభాగ్యం టీంసభ్యులు జీపీ స్వామి తిరుపతి గౌడ్,చీకోటి వెంకటేశం,పంజా శ్రీనివాస్ కొమ్మాటబాబు నాయిని వెంకటేశం, భూపతి, నగేష్,మావురం రాజు అరుణ్,వినయ్ గౌడ్, యాదగిరి గౌడ్ మహేష్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ బూత్ ను సైతం వదల్లేదు..





**మందమర్రి,జూన్ 22(సూర్యరేఖ)** అధికార పార్టీకి చెందిన ఫ్లెక్సీలతో ఏకంగా పోలీసులకు చెందిన ట్రాఫిక్ బూత్ నే మూసివేయడం పట్ల స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.నిత్యం ప్రయాణికులతో,వాహనాల రద్దీతో బిజిగా ఉండే మందమర్రి పట్టణంలోని జయ శంకర్ బస్టాండ్ లో ట్రాఫిక్ పోలీసుల కోసం ఏర్పాటు చేసిన ట్రాఫిక్ బూత్ ను యదేచ్ఛగా ఫ్లెక్సీలతో మూసి వేశారు.ట్రాఫిక్ ను నియంత్రించే పోలీసులకు ఎండ, వాన నుండి ఉపశమనం కోసం ప్రయాణికులకు సూచనలు ఇవ్వడానికి హెల్మెట్లు,ఇతర సామగ్రిని భద్రపరచడానికి జంక్షన్ వద్ద ట్రాఫిక్ పోలీసులకు చిన్నపాటి షెల్టర్లు ఏర్పాటు చేశారు.పోలీసులకు సంబంధిన ట్రాఫిక్ బూతుకు ఫ్లెక్సీలు కట్టడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయం పై పోలీసులు కూడా చేసి చూడనట్లు వ్యవహరించడం పట్ల స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికే పట్టణంలో ఇష్టా రీతిలో అనుమతుల్లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం వివాదాస్పదంగా మారిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో పట్టణంలో పోటా పోటీగా వెలుస్తున్న ఫ్లెక్సీల హోరుతో ప్రజలు బేజారు అవుతున్నారు. వర్షాకాలం నేపథ్యంలో వీచే గాలి దుమారానికి ఫ్లెక్సీ హోర్డింగులు ప్రయాణిస్తున్న వారిపై పడి అనుకోని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రమాదం సంభవించక ముందే సంబంధిత అధికారులు, పోలీసులు చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

# బోర్డు తిప్పేసిన ప్రతిభ జూనియర్ కాలేజ్ యాజమాన్యం







**రూ.8 కోట్ల అప్పు చేసి కాలేజీ బిల్డింగ్ ఇతరులకు అమ్ముకొన్న ప్రిన్సిపాల్..**

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,జూన్22(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రతిభ జూనియర్ కాలేజ్ నిర్వహిస్తున్న మహేందర్ రెడ్డి రూ. 8 కోట్ల అప్పు చేసి,అప్పు కట్టే పరిస్థితి లేక కాలేజ్ బిల్డింగు ఇతరులకు అమ్ముకొని అక్కడి నుండి పరారయ్యాడు. అయోమయంలో విద్యార్థులు వారి సర్టిఫికెట్ల కోసం కాలేజీకి వస్తే..ఆ బిల్డింగ్ ఇతరులకు అమ్ముకున్నట్లు మహేందర్ రెడ్డి అక్కడి నుండి పరారైన విషయం తెలుసుకున్న కాలేజ్ విద్యార్థులు కంగుతిన్నారు. పరారైన మహేందర్ రెడ్డి విద్యార్థుల సర్టిఫికెట్లను మధ్యవర్తికి అప్పజెప్పి వెళ్లిపోవడంతో ఆ మధ్యవర్తి ఒక్కొక్క విద్యార్థి దగ్గర ఆరు నుండి పదివేల వరకు తీసుకుంటూ సర్టిఫికెట్లను ఇవ్వడం మొదలుపెట్టాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు తెలిపారు. ఇంత జరిగినా ఉన్నత అధికారులు ఏం చేస్తున్నారు. అసలు అర్హత ఉన్నటువంటి కాలేజీలు ఎన్ని అందులో చదివితే విద్యార్థుల భవిష్యత్తు ఎంతవరకు ఉపయోగపడు తుంది అనే దానిపై ఆలోచించకుండా నిమ్మకు నీరెత్తినట్లు అధికారులు వ్యవహరిస్తున్నారు. ముందుజాగ్రత్త చర్యలు చేపట్టే విద్యార్థులు నష్టపోకుండా ఉంటారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

## కార్యకర్తల సంక్షేమమే జనసేనాని సంకల్పం..

**జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం,ఐడి కార్డుల పంపిణీ..**
**జనసేన జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆవుల సాగర్**



**మందమర్రి,జూన్22(సూర్యరేఖ)**జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ప్రతి కార్యకర్తకు ఎల్లవేళలా పార్టీ అండగా నిలుస్తుందని, దేశంలో ఎక్కడా లేని రీతిలో కార్యకర్తల సంక్షేమం కుటుంబ భద్రతకు పెద్దపీట వేసిన ఘనత జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కి దక్కుతుందని జనసేన పార్టీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు ఆవుల సాగర్ అన్నారు. పట్టణంలోని మందమర్రి (వి)లో ఆదివారం కార్యకర్తలకు పార్టీ సభ్యత్వ నమోదు పత్రాలను,గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కార్యకర్తల సంక్షేమమే జనసేన పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు. పార్టీలో క్రియాశిలక సభ్యులకు రూ. 5లక్షల ప్రమాదభీమా హాస్పిటల్ ఖర్చులకు రూ. 50వేల వరకు ఆర్థిక సహాయం, కేవలం 500 రూపాయలకే 5లక్షల ప్రమాదభీమా ఇవ్వడం అనేది దేశంలో ఏ రాజకీయా పార్టీలో లేని విధంగా పార్టీ కార్యకర్తల కోసం ఆలోచించడం అధినేత పవన్ కళ్యాణ్ గొప్పతనం అని ఆయన కొనియాడారు. అదే విధంగా జనసైనికులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. రానున్న గ్రామ పంచాయతీ,మున్సిపాలిటీ ఎన్నికల్లో జనసేన పార్టీ బరిలో నిలుస్తుందని స్పష్టం చేశారు. పార్టీ సిద్ధాంతాలు,పవన్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి జనసేన బలోపేతం,విజయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మేకల పవన్ కళ్యాణ్,రోడ్డ శేఖర్, అర్చనపెల్లి చరణ్,ఆవుల శ్రావణ్,యాదగిరి ప్రసాద్, ఈశ్వర్,కళ్యాణ్,అజయ్,కిరణ్,గంగారం,శ్రీకాంత్, లక్షణ్,వేల్పుల ప్రవీణ్, వోట్ల సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## స్నేహం పేరుతో స్నేహితురాలిని మోసం చేసిన గ్యాంగ్



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,జూన్ 22(సూర్యరేఖ)** ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండల పరిధిలోని స్నేహితురాలిని మోసం చేసిన ఎనిమిది మంది గ్యాంగ్ ను ఆదివారం పోలీసులు పట్టుకున్నారు. స్నేహం పేరుతో పరిచయం ఏర్పాటు చేసుకుని చాటింగ్ చేస్తూ దిగిన ఫోటోలను వాయిస్ రికార్డులను ఎనిమిది మంది షేర్ చేసుకుంటూ ఆమె హింసించడం మొదలుపెట్టారు. ఆమె పేరుపై ఫేస్బుక్ ఖాతా ఓపెన్ చేసి ఇబ్బందులకు గురి చేశారు. వీరి టార్చర్ భరించలేక బాలిక ధైర్యంతో పోలీసులను ఆశ్రయించింది. ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు గుడిహత్నూర్ పోలీసులు షీటీమ్ బృందం రంగంలోకి దిగింది. ఆదివారం 8 మందిని అరెస్టు చేయగా అందులో ఇద్దరు మైనర్లు కాగా ప్రధాని నిందితులుసైతం మైనర్ గా ఉండడం విశేషం. ఇద్దరినీ ఆదిలాబాద్ జోనల్ కోర్టుకు పంపించగా ఆరుగురిని రిమాండ్ కు పంపించినట్లు తెలిపారు. పవర్,వంశీ,తరుణ్,సింగ్,సుధీర్,విట్టల్ తో పాటు ఇద్దరు మైనర్లు కూడా ఆ అమ్మాయిని వేధించినట్లు తెలియడంతో ఇచ్చోడా సీఐ, గుడిహత్నూర్ పోలీసులు 48 గంటలకు శోధించి నిందితులను పట్టుకోవడంతో అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మాదకద్రవ్యాలతో భవిష్యత్ నాశనం..

**మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన..**
**ఎస్ఐ గోపతి సురేష్**




**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,జూన్22(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా లక్షట్ పేట మండల కేంద్రంలోని బాలుర పాఠశాల మైదానంలో యువతకు డ్రగ్స్, డ్రైవింగ్ పై లక్షటి పేట ఎస్ఐ గోపతి సురేష్ ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చిన్నపిల్లలకు వాహనాలు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని,హెల్మెట్ ధరించాలని ఆయన తెలిపారు. గంజాయి,డ్రగ్స్,మత్తు మందులు, గుట్కాలు ప్రమాదకరమన్నారు. విద్యార్థులు ఇంటర్నెట్ను సద్వినియోగం చేసుకోవాలని,సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. నేటి యువత రేపటి భావి భారత పౌరులని,వీరిలో కొంతమంది డ్రగ్స్కు ఆకర్షితులు కావడంతో దేశ భవిష్యత్తు నాశనం అవుతోందని,దీనిని గుర్తించి కలిగే పరిణామాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఎంతో మంచి కోరికలతో చదివిస్తున్న తల్లిదండ్రుల ఆశలను దూరం చేస్తూ నవ యువత డ్రగ్స్ కు అలవాటు పడి తమ జీవితాలను పాడు చేసుకోవద్దని ఆయన తెలిపారు. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే అనర్థాలు,నష్టాల గురించి విద్యార్థులకు సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని తెలిపారు.

# ఆ ఆరు డిమాండ్లు నెరవేర్చాలి

**మంత్రి సీతక్కకు హరీష్ రావు లేఖ**



**హైదరాబాద్,జూన్ 22(సూర్యరేఖ)** తెలంగాణ పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్కకు మాజీ మంత్రి హరీశ్‌రావు లేఖ రాశారు.రాష్ట్రంలో గ్రామాల స్థితి,పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి దయనీయంగా మారిందని లేఖలో పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామపంచాయతీలకు ఇచ్చిన నిధులు ప్రజాప్రతినిధులు పంచాయతీ కార్యదర్శుల పనితీరు వల్ల తెలంగాణ గ్రామాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నిధులు రాకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు తమ సొంత నిధులు ఖర్చు చేస్తున్నారని,ఆ బిల్లులు రాక ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. మాజీ సర్పంచులకు సైతం బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు పేర్కొన్నారు. స్థానిక సంస్థల నోటిఫికేషన్ వస్తే..బిల్లులు రావడం మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉన్నందున త్వరగా విడుదల చేయాలని కోరారు. ఈ మేరకు ఆరు డిమాండ్లను హరీశ్‌రావు తన లేఖలో ప్రస్తావించారు.గ్రామ పంచాయతీలకు సంబంధించిన నిధులను వెంటనే విడుదల చేయాలని,గతంలో చేసిన పనులకు మాజీ సర్పంచులు,పంచాయతీ కార్యదర్శుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలన్నారు. అభయహస్తం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించి, పారిశుద్ధ్యం పెంపొందించాలని పేర్కొన్నారు.గత మూడు నెలలుగా పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,వెంటనే వారికి వేతనాలు చెల్లించాలన్నారు.గతేడాది నవంబర్‌లో నిర్వహించిన ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఇప్పటి వరకు వేతనాలు చెల్లించకపోవడం శోచనీయమని వెంటనే వారి వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# చేపల సంఘం నుండి ముదిరాజ్ సంఘంకు వచ్చే నిధుల దుర్వినియోగం







## పోలీస్ స్టేషన్ వద్ద నిరసన..

**రామయంపేట,జూన్22(సూర్యరేఖ)** రామాయంపేటలోని ముదిరాజ్ సంఘంలో నిధుల దుర్వినియోగానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది ముదిరాజ్ సంఘం సభ్యులు ఆదివారం రామాయంపేట పోలీస్ స్టేషన్‌ను ముట్టడించారు. గత కొన్ని సంవత్సరాలుగా చేపల సంఘం నుండి ముదిరాజ్ సంఘానికి రావాల్సిన వాటాలో కొందరు పెద్ద మొత్తంలో డబ్బులు కాజేశారని వారు తీవ్ర ఆరోపణలు చేశారు.ఈ సందర్భంగా ముది రాజ్ సంఘం ప్రతినిధులు దేవుని రవి,చిలుక గంగాధర్, రెడ్డమైన నరేష్,లు మాట్లాడుతూ...గత రెండు నుండి మూడు సంవత్సరాలలో సంఘానికి రావాల్సిన సుమారు రూ. 20 నుండి 30 లక్షలను సంఘం సభ్యులైన దేవుని సర్వయ్య దేవుని నరసింహులు, అక్కల వెంకటి (పండ్ల బండి) కాజేశారని ఆరోపించారు. అందుకు సంబంధించిన అన్ని ఆధారాలు తమవద్ద ఉన్నాయని వారు తెలిపారు. సంఘంలో నుండి డబ్బు కాజేసిన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. అంతే కాకుండా ఒకే సంఘంలో ఉన్నప్పటికీ, మూడు చెరువులలోని చేపల ఆదాయంలో ఒక చెరువు ఆదాయం ముదిరాజ్ సంఘానికి చెందే విధంగా పెద్దమ్మ గుడికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. దాదాపు 800 మంది సభ్యులున్న ముదిరాజ్ సంఘంలో సొసైటీలో పేర్లు ఉన్న కారణంగా కేవలం 60 నుండి70 మందికి మాత్రమే రామాయంపేటలోని మూడు చెరువుల చేపలపై హక్కులు లభిస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దమ్మ జాతర నిర్వహణకు సుమారు రూ.10 లక్షల వరకు ఖర్చు అవుతుందని,ఈ ఖర్చు నిరుపేదల నుండి కూడా వాటాగా వసూలు చేయాల్సి వస్తుందని వారు వివరించారు.కావున 800 మంది సభ్యులందరికీ వాటా లభించేలా మల్లే చెరువులోని చేపలను పెద్దమ్మ గుడికి కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.నిధుల దుర్వినియోగానికి పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోకపోతే తమ ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని ముదిరాజ్ సంఘం సభ్యులు హెచ్చరించారు.ఈ ఘటన రామాయంపేటలో చర్చనీయాంశంగా మారింది.

# రాజేంద్రనగర్ కు చెందిన శర్మజీ యోగా కేంద్రం ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక టూర్..







**వరంగల్ లోని దేవాలయాల సందర్శనకు వెళ్లిన 30 మంది సభ్యులు**

**రాజేంద్రనగర్,జూన్22(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ కు చెందిన శర్మజీ యోగా కేంద్రం సభ్యులు ఆదివారం వరంగల్ లోని భద్రకాళీ దేవాలయం,వెయ్యి స్థంబాల గుడి,రామప్ప దేవాలయాలను సందర్శించారు.శర్మజీ యోగా కేంద్రం నిర్వాహకులు,యోగా గురువులు మూల్ చంద్ శర్మ నేతృత్వంలో 30 మంది సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మూల్ చంద్ శర్మ మాట్లాడుతూ...ఆధ్యాత్మిక చింతన మనిషి ప్రవర్తనలో మార్పును కలుగచేస్తుందన్నారు.యోగా ద్వారా ఆరోగ్యం ఏకగ్రత సాదించవచ్చని,అదే సందర్భంలో ఆధ్యాత్మిక చింతన ఉంటే కుటుంబం, మనిషి జీవితంలో అనేక మార్పులు వస్తాయన్నారు. అందుకే యోగా కేంద్రం సభ్యులను ఆధ్యాత్మిక టూర్ కు తీసుకువెళ్లి హిందు దేవాలయాల ప్రత్యేక గురించి తెలియజేయడం జరిగిందన్నారు.



## బదిలీల విషయంలో యాజమాన్యం అవలంబిస్తున్న విధానం సరికాదు..

**సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి**

**మందమర్రి,జూన్22(సూర్యరేఖ)** బదిలీల విషయంలో సింగరేణి యాజమాన్యం అవలంబిస్తున్న విధానం సరికాదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి ఆరోపించారు. ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ ..ఇటీవల సింగరేణి యాజమాన్యం నాలుగు సంవత్సరాల కంటే ఎక్కువ కీలక డిపార్ట్ మెంట్ లో సర్వీసు ఉన్న ఆఫీసు సిబ్బందిని ఇతర శాఖలోకి బదిలీ చేయాలని,మరల ఇదివరకటి శాఖకు బదిలీ చేయకూడదని,పరస్పర బదిలీలకు కఠిన నిబంధనలతో కూడిన సర్క్యులర్ యాజమాన్యం సవరించాలని డిమాండ్ చేశారు. అధికారులు ఐదు సంవత్సరాలు నుంచి ఒక ఏరియాలో పని చేయకూడదనే నిబంధనలను 10 సంవత్సరాలకు పెంచడం కొంతమంది అధికారుల అవినీతి పెరిగిపోయే ప్రమాదం ఉన్నదని, యాజమాన్యం ఇప్పటివరకు ట్రాన్స్ఫర్ పెట్టుకున్న వారిని పరిశీలించి నిర్ణయం తీసుకోకుండానే కొత్తగా కార్మికులకు మాత్రం నాలుగు సంవత్సరాలు నుంచి పని చేయకూడదంటూ ట్రాన్స్ఫర్ చేయడం వలన పరోక్షంగా అధికారులకు పైరవీకారులకు లబ్ధి చేకూరే విధంగా ఉన్నదని తెలిపారు.దీనివలన ఆయా శాఖల్లో కొత్తగా వచ్చే వారు పనులు నేర్చుకోవడానికి సమయం పట్టడం వలన పెండింగ్లో పడే అవకాశం ఉన్నదని,కావున పాత విధానాన్ని కొనసాగించాలన తెలిపారు.కోడ్ ఆఫ్ డిసిప్లిన్ ప్రకారం అన్ని మాతోనే మాట్లాడాలని చెబుతున్న గుర్తింపు సంఘం ఇలాంటి కఠిన నిబంధనలతో కూడిన సర్క్యులర్లను స్ట్రక్చరల్ సమావేశం నిర్వహించేంత వరకు ఈ సర్క్యులర్ ఎందుకు ఆపు చేయించలేక పోయారని ప్రశ్నించారు. దీనివలన తాజాగా భూపాలపల్లిలో దాదాపు 20 మందికి పైగా క్లరికల్ స్టాఫ్ ట్రాన్స్ఫర్లను ఆపాలన్నారు.అంతేకాకుండా నైని బ్లాక్ కు పెట్టుకోవాలని నోటీసు బోర్డులు వేస్తూ ఎవరు పెట్టుకోకుంటే జూనియర్లను పంపిస్తామని ఇబ్బంది పెట్టడం సరికాదని,ఇప్పటికే క్లరికల్ సెక్యూరిటీ ఫీట్టర్, ఎలక్ట్రిషన్,మైనింగ్ స్టాప్ సిబ్బంది తక్కువగా ఉన్నారని,అవసరమైతే నైని బ్లాక్ కు వెళ్లే వారికోసం ప్రత్యేక నోటిఫికేషన్ ఇచ్చి తమ ఇష్టానుసారం ఉన్న వారిని పంపించాలని అన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా కమ్యూనిటీ కాంటాక్ట్..

**సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి**





**మందమర్రి,జూన్ 22(సూర్యరేఖ)** శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా అసాంఘిక కార్యకలాపాల కట్టడి కొరకు మందమర్రి పట్టణంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగిందని సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని శ్రీవెంకటేశ్వర ఆలయం ఏరియాలో ఆదివారం తెల్లవారు జామున కమిటీ కాంటాక్ట్ కార్యక్రమం చేపట్టి కాలనీలో అనుమానిత ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.ఏరియాకు కొత్తగా వచ్చిన వ్యక్తుల వివరాలను సేకరించడంతో పాటు,సరైన ధ్రువపత్రాలు లేని 27 ద్విచక్ర వాహనాలను,4 త్రిచక్ర వాహనాలను (ఆటోలు) సీజ్ చేశారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... పట్టణాన్ని నేర రహిత పట్టణంగా తీర్చిదిద్దడంతో పాటు ప్రజలకు రక్షణ కల్పించుటకు పోలీసు యంత్రాంగం పనిచేస్తుందని స్పష్టం చేశారు.ప్రజల భాగస్వామ్యంతోనే సంపూర్ణ నేర నిర్మూలన సాధ్యమని అన్నారు.కాలనీలో అపరిచితులు,నేర చరిత్ర కలిగిన వారు ఆశ్రయం కలిగిన రైతులు పొందుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే పోలీసులకు రహస్యంగా సమాచారం అందించాలని కోరారు.యువత గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు.చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.యాంటీ-డ్రగ్ అవేర్‌నెస్ వారోత్సవాల్లో భాగంగా మత్తుపదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.కాలనీల స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని,దీనికి పోలీసుల పూర్తి సహకారం ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.తెలియని మెసేజ్లను లింకులను ఓపెన్ చేయవద్దని తమ పిల్లల యొక్క మొబైల్ ఫోన్ను వినియోగం తరచుగా పరిశీలిస్తూ ఉండాలని, గంజాయి తదితర మాదకద్రవ్యాలను నిలువరించడం కోసం ప్రజలు సహాయ సహకారాలు అందించాలని కోరారు.వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి,డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు.తనిఖీల్లో బాగంగా అందిన సమాచారంతో ఒక మహిళ ఇంటిపై దాడి చేసి, అమ్మకానికి సిద్ధంగా ఉన్న 8 లీటర్ల ప్రభుత్వ నిషేధిత గుడుంబాను స్వాధీనం చేసుకొని మహిళపై కేసు నమోదు చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై రాజశేఖర్,అదనపు ఎస్సై శ్రీనివాస్,రామకృష్ణాపూర్ అదనపు ఎస్సైలలిత,పోలీస్ సిబ్బంది,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అ'పూర్వం ఆత్మీయ సమ్మేళనానికి ఏర్పాట్లు



40 సంవత్సరాల తర్వాత కలుసుకోనున్న రాజేంద్రనగర్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు..



**రాజేంద్రనగర్,జూన్22(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1984– 85వ విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 40 సంవత్సరాలు అయిన సందర్భంగా ఈనెల 29వ తేదీన అత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు.ఉప్పర్ పల్లి పిల్లర్ నెంబర్ 175 వద్ద గల ఇంపిరియా బంకెట్ హాల్ లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించను న్నారు. తమకు అనాడు పాఠాలు చెప్పిన గురువులు మూర్తిసార్,జంగయ్య సార్, అనంతరెడ్డి సార్, గాబ్రియేలమ్మ టీచర్ కమల టీచర్ లతో పాటు మరి కొందరిని అహ్వానిస్తున్నారు.పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని విజయవంతం చేయడానికి నిర్వాహణ కమిటీ సభ్యులు వై.శ్రీధర్,సామ సుమన్ రెడ్డి ఎస్.నర్సింహ్మారెడ్డి బి.ఆంజనేయులు బి.వేణు గోపాల్,ఎం.శ్రీనివాస్ యాదవ్ ఎం.రాంబాబు యాదవ్ చక్రపాణి బి.వేణుగోపాల్ సత్యనారాయణ. ఎభీమయ్య కె.విజయ్ కుమార్ వై.రామానంద స్వామీ మంజూరు అహ్మద్ జి.చిమన్ లాల్, ఎం.నాగ భూషణం బి.శంకు స్వామి,శివ కుమార్, షమీమ్ సుల్తానా విజయలక్ష్మీ పి.లీల నాయుడు లతో పాటు మరికొందరు ముందుండి నాయకత్వం వహిస్తున్నారు.40 సంవత్సరాల తర్వాత ఒకే వేధిక పై కలుసుకుంటున్న రాజేంద్రనగర్ లో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆ రోజు తమ అనుభూతులను, మధురానుభావాలను చెప్పుకుని సంతోషించడానికి అత్రుతతో ఎదురుచూస్తున్నారు.

# మళ్లీ స్విస్ బ్యాంకు వైపు చూపు




**న్యూఢిల్లీ :** స్విస్ బ్యాంకుల్లో భారతీయులు దాచుకునే డబ్బు ఏడాదిలో భారీగా పెరిగిపోయింది. 2024లో మూడింతలు పెరిగి 3.5 బిలియన్ స్విస్ ఫ్రాంక్‌లు అంటే సుమారు రూ. 37,600 కోట్లకు చేరింది. ఇది 2023లో 1.04 బిలియన్ స్విస్ ఫ్రాంక్‌లు అంటే రూ. 9,771 కోట్లు మాత్రమే. 2021 తర్వాత అత్యధికం అని రికార్డులు చెబుతున్నాయి. ఆ సంవత్సరం భారతీయుల డబ్బు 3.83 బిలియన్ స్విస్ ఫ్రాంక్‌లు అంటే సుమారు రూ. 30,500 కోట్లు స్విస్ బ్యాంకుల వద్ద ఉంది. అయితే ఆ తర్వాత ఒక్క సారిగా భారతీయులు స్విస్ బ్యాంకుల నుంచి డబ్బులు డ్రా చేశారు. 2023లో 70 శాతం తగ్గిపోయింది. కానీ ఇప్పుడు అనూహ్యంగా పెరుగుతోంది. స్విస్ బ్యాంకుల్లో భారతీయ డబ్బు వివిధ రూపాల్లో ఉందని నివేదికలు చెబుతున్నాయి. 346 మిలియన్ స్విస్ ఫ్రాంక్‌లు అంటే సుమారు రూ. 3,675 కోట్లు కస్టమర్ డిపాజిట్ల ద్వారా ఉన్నాయి. ఇతర బ్యాంకుల ద్వారా స్విస్ బ్యాంకుల్లోకి వచ్చిన 3.02 బిలియన్ స్విస్ ఫ్రాంక్‌లుగా తేల్చారు. 2022లో 427 మిలియన్ స్విస్ ఫ్రాంక్‌లతో పోలిస్తే ఇలాంటి డిపాజిట్లు భారీగా పెరిగాయి. ట్రస్ట్‌ల ద్వారా 41 మిలియన్ స్విస్ ఫ్రాంక్‌లు జమ అయ్యాయి. బాండ్లు, సెక్యూరిటీలు, ఇతర ఆర్థిక సాధనాల ద్వారా 135 మిలియన్ స్విస్ ఫ్రాంక్‌లు బ్యాంకుల్లో జమ అయ్యాయి. కస్టమర్ డిపాజిట్లు మొత్తం డబ్బులో కేవలం పదో వంతు మాత్రమే , మిగిలినవి ప్రధానంగా బ్యాంకింగ్ ఛానళ్లు, ఆర్థిక సంస్థల ద్వారా డిపాజిట్ అయ్యాయి. భారతదేశంలోని స్విస్ బ్యాంకుల బ్రాంచ్‌లు , ఇతర ఆర్థిక సంస్థల ద్వారా ఎక్కువగా డిపాజిట్లుఅవుతున్నాయి. : స్విట్జర్లాండ్ అధునాతన ట్రస్ట్ చట్టాలు సంపన్న కుటుంబాలు తమ ఆస్తులను ఆఫ్‌షోర్ ని ద్వారా అంటే బినామీల ద్వారా డిపాజిట్ చేసుకుని రక్షించుకోవడానికి అవకాశం కల్పిస్తున్నాయి. ఇలాంటి వాటిని "నల్లధనం"గా ప్రకటించే చట్టాలు స్విస్ లో లేవు. భారత నివాసులు స్విట్జర్లాండ్‌లో ఉంచిన ఆస్తులు చట్టబద్ధమైనవిగానే భావిస్తున్నారు. 2018 నుండి భారత్ మ, స్విట్జర్లాండ్ మధ్య ఆటోమేటిక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ ఒప్పందం అమలులో ఉంది. అప్పటి నుంచి స్విస్ బ్యాంకులకు సంబంధించిన సమాచారం కేంద్రానికి వస్తోంది. స్విస్ బ్యాంకుల్లో విదేశీ క్లైంట్ల మొత్తం నిధులు 2024లో 977 బిలియన్ స్విస్ ఫ్రాంక్‌లకు, 2023లో 983 బిలియన్ నుండి స్వల్పంగా తగ్గాయి. అత్యధికంగా యూకే , యూఎస్ , వెస్ట్ ఇండీస్ కు చెందిన వారు స్విస్ బ్యాంకుల్లో డబ్బులు దాచుకుంటున్నారు. భారత్ 2023లో 67వ స్థానం నుండి 2024లో 48వ స్థానానికి పెరిగింది. స్విస్ బ్యాంకులో అకౌంట్ ఉండటం అంటే.. భారత్ లో నల్లధనం దాచుకోవడానికేనని అనుకుంటారు. రాజకీయ నేతలు అలా ప్రచారం చేశారు. అయితే ఇందులో ఎంత నల్లధనం ఉందన్నది మాత్రం ఎవరికీ తెలియదు.

స్విస్ నేషనల్ బ్యాంక్ డేటా ప్రకారం, కొవిడ్ మహమ్మారి సమయంలో స్విస్ బ్యాంకుల్లో భారతీయుల డిపాజిట్లు గణనీయంగా పెరిగాయి. ఈ డిపాజిట్లు పది సంవత్సరాల గరిష్ఠ స్థాయి 602 మిలియన్ స్విస్ ఫ్రాంక్ లను తాకాయి. అయితే కొవిడ్ ముగిసిన తర్వాత స్విస్ బ్యాంకులో మళ్లీ భారతీయుల డిపాజిట్లు తగ్గడం ప్రారంభించాయి. 2023లో 309 మిలియన్ స్విస్ ఫ్రాంక్ ల డిపాజిట్లు ఉన్నాయి. 2024లో అవి 37 మిలియన్ స్విస్ ఫ్రాంక్ లు పెరిగి 346 మిలియన్ స్విస్ ఫ్రాంక్ లకు చేరుకున్నాయి. ఈ వార్షిక పెరుగుదల ఉన్నప్పటికీ గత దశాబ్ద కాలంలో డిపాజిట్లు తగ్గాయి. అయితే, స్విస్ బ్యాంకులో భారతీయుల డిపాజిట్లు మాత్రమే కాదు. ప్రపంచంలోని అనేక ఇతర ప్రధాన ఆర్థిక వ్యవస్థలు ఉన్న దేశస్థుల డిపాజిట్లు కూడా తగ్గుముఖం పట్టాయి. యూకే జాతీయుల డిపాజిట్లు 2015లో 44 బిలియన్ స్విస్ ఫ్రాంక్ ల నుంచి 2024 నాటికి 31 బిలియన్ స్విస్ ఫ్రాంక్ లకు తగ్గాయి.

చైనా దేశస్థుల డిపాజిట్లు కూడా తగ్గుముఖం పట్టాయి. 5.01 బిలియన్ స్విస్ ఫ్రాంక్ ల నుంచి 4.3 బిలియన్ స్విస్ ఫ్రాంక్ లకు తగ్గాయి.

భారత్ పొరుగు దేశాలైన పాకిస్థాన్, బంగ్లాదేశీయుల కూడా స్విస్ బ్యాంకులో డిపాజిట్లను తగ్గించారు.

గత పదేళ్లలో స్విస్ బ్యాంకుల్లో పాకిస్థాన్ జాతీయుల డిపాజిట్లు భారీగా తగ్గాయి. పాకిస్థాన్ దేశస్థుల డిపాజిట్లు 2015లో 947 మిలియన్ స్విస్ ఫ్రాంక్ లుగా ఉన్నాయి. కానీ 2024 నాటికి 241 మిలియన్ స్విస్ ఫ్రాంక్ లకు గణనీయంగా తగ్గాయి. డిపాజిట్లలో దాదాపు 75 శాతం తగ్గుదల కనిపించింది.

బంగ్లాదేశ్ జాతీయుల విషయంలో కూడా ఇదే ధోరణి కన్పించింది. స్విస్ బ్యాంకుల్లో బంగ్లా దేశీయుల డిపాజిట్లు 2015లో 48 మిలియన్ స్విస్ ఫ్రాంక్ లు ఉన్నాయి. 2024లో కేవలం 12.6 మిలియన్ స్విస్ ఫ్రాంక్ లకు తగ్గాయి. దాదాపు 73 శాతం డిపాజిట్లు తగ్గాయి.

సౌదీ అరేబియా పౌరుల డిపాజిట్లు గత పదేళ్లలో దాదాపు సగానికి తగ్గాయి. 2015లో 8.3 బిలియన్ స్విస్ ఫ్రాంక్ ల డిపాజిట్లు ఉండేవి. అవి 2024 నాటికి 4.8 బిలియన్ స్విస్ ఫ్రాంక్ లకు తగ్గాయి.

అమెరికన్ జాతీయుల డిపాజిట్లలో కూడా భారీ తగ్గుదల కనిపించింది. స్విస్ బ్యాంకుల్లో వారి డిపాజిట్లు 2015లో 64.2 బిలియన్ స్విస్ ఫ్రాంక్ లు ఉండేవి. 2024 నాటికి అవి 24.4 బిలియన్ స్విస్ ఫ్రాంక్ లకు పడిపోయాయి. దాదాపు 62 శాతం తగ్గుదల కనిపించింది.

స్విస్ నేషనల్ బ్యాంక్ విడుదల చేసిన డేటా ప్రకారం, స్విస్ బ్యాంకుల్లో విదేశీ డిపాజిట్లు తగ్గుతున్న విస్తృత ధోరణి కనిపించింది. నిబంధనలను కఠినతరం చేయడం, పెరిగిన పరిశీలన, అంతర్జాతీయ ఆర్థిక పారదర్శకత నిబంధనలలో మార్పులు వంటి వివిధ కారణాల వల్ల స్విస్ బ్యాంకుల్లో విదేశీ డిపాజిట్లు తగ్గుతున్నాయి.

గత దశాబ్దంలో స్విస్ బ్యాంకుల్లో భారతీయుల డిపాజిట్లు తగ్గాయి. అయితే, 2021లో కొవిడ్ సమయంలో డిపాజిట్లలో తాత్కాలిక పెరుగుదల కనిపించింది. ఆ తర్వాత మళ్లీ డిపాజిట్లు తగ్గుముఖం పట్టాయి.

# కొండా దంపతులపై నేతలు తిరుగుబాటు

**వరంగల్ :** ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్‌లో వర్గపోరు తారాస్థాయికి చేరుకుంది. ఇన్నాళ్లు నివురు గప్పిన నిప్పులా ఉన్నా కోల్డ్‌వార్ కొండా మురళీ వ్యాఖ్యలతో ఇప్పుడు బహిర్గతమైంది. మంత్రి కొండా సురేఖతో ఎమ్మెల్యేలకు కొనసాగుతున్న పొలిటికల్ గ్యాప్‌ను మాజీ ఎమ్మెల్సీ మురళీధర్‌రావు వ్యాఖ్యలు బహిర్గతం చేస్తున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆయా నియోజకవర్గాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న 11 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేల మధ్య గత కొద్దిరోజులుగా చాటుమాటుగా సాగుతున్న రాజకీయ కుట్రలు.. ఇప్పుడు ప్రత్యక్షంగా విమర్శలు చేసుకునే స్థాయికి చేరుకున్నాయి.వరంగల్ కాంగ్రెస్ పార్టీలో కొండా దంపతులు వర్సెస్ ఇతర నేతలన్నట్లుగా పరిస్థితి మారింది. మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ నేత కొండా మురళి స్వంత పార్టీ ఎమ్మెల్యే పై చేసిన వ్యాఖ్యల పై ఆపార్టీ ఎమ్మెల్యేలు, నేతలు హన్మకొండ లోని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నివాసంలో సమావేశమయ్యారు. వరంగల్ కాంగ్రెస్ పార్టీకి కొండా దంపతులు పెద్ద సమస్యగా మారారు. మంత్రిగా ఉండి పార్టీకి డ్యామేజ్ అయ్యేలా కొండా సురేఖ తరచూ మాట్లాడుతూం టారు. ఆమె వల్ల ప్రభుత్వం తో పాట ?ఇతర మంత్రులకూ సమస్యలు వస్తున్నాయి. తాజాగా కొండా మురళి కూడా రెచ్చిపోతున్నారు. గురువారం ఆయన అనుచరులతో సమావేశం పెట్టి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడారు. రేవూరి ప్రకాష్ రెడ్డి, కడియం శ్రీహరిలతో పాటు ఇతర కాంగ్రెస్ నేతల్ని కించ పరుస్తూ మాట్లాడారు.కొండా సురేఖ మంత్రి పదవి ఎక్కడికీ పోదని చాలెంజ్ చేశారు.కొండా దంపతుల వ్యవహారం రాను రాను గీత దాటిపోతూండటంతో.. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఆపార్టీ ఎమ్మెల్యేలు, నేతలు హన్మకొండ లోని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నివాసంలో సమావేశమయ్యారు. మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలు, నేతలపై వ్యాఖ్యలు చేయడం సరికాదని ఇప్పటి వరకూ కొండా దంపతులను భరిస్తున్నామని .. ఇక తమ వల్ల కాదని వారు తేల్చేశారు.

## ధాన్యం టెండర్ల స్కాంపై మౌనం ఎందుకు..? మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి




**హైదరాబాద్ :** ధాన్యం టెండర్లలో 1100 కోట్ల కుంభకోణం జరిగిందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. అసెంబ్లీలో కేటీఆర్, హరీష్ రావు మాట్లాడిన ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. కోర్టులో బీఆర్ఎస్ ఈ వ్యవహారంపై పిటిషన్ దాఖలు చేసిందని తెలిపారు. అయితే విచారణ సందర్భంగా ప్రభుత్వం కౌంటర్ దాఖలు 16 సార్లు వాయిదా కోరడంలో అంతర్యం ఏంటని నిలదీశారు. అన్ని ఆధారాలతోవిజిలెన్స్ కమిషన్‌కి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆక్షేపించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై సతీష్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌తో కలిసి పెద్ది సుదర్శన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ధాన్యం టెండర్లలో కేవలం నలుగురు బిడ్డలు మాత్రమే పాల్గొన్నారు. మద్దతు ధరకు మించి మిల్లర్ల వద్ద రూ. 2230లకు క్వింటాల్ చొప్పున 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారని.. ఇందులో 1100 కోట్ల కుంభకోణానికి తెరలేపారని చెప్పారు. దీనిపై 270 మంది బ్యాంకు ఖాతాలు సేకరించి నగదు బదిలీ అయినట్టు ఆధారాలతో బీఆర్ఎస్ బట్టబయలు చేసిందన్నారు. ఈ స్కామ్ లో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి హస్తం ఉన్నదని ఆరోపించారు. అక్రమాల ద్వారా సమకూరిన 1100 కోట్లలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు 10 కోట్ల చొప్పున అందజేశారని, ఇందులో కొంత మొత్తాన్ని ఢిల్లీకి మూటలు పంపారని విమర్శించారు.. మిగిలిన మొత్తాన్ని సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ పంచుకున్నారని ధ్వజమెత్తారు. ఈ కుంభకోణంపై బీజేపీ మంత్రులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. వారికి చిత్తశుద్ధి ఉంటే సిబిఐ, ఈడి విచారణ కోరాలని డిమాండ్ చేశారు. లేదంటే రెండు పార్టీలు ఒకటే అనే విషయం ఒప్పుకోవాలన్నారు. ధాన్యం కుంభకోణంపై ప్రభుత్వం స్పందించకుంటే సివిల్ సప్లై కమిషనరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కేటీఆర్ విదేశాల నుంచి రాగానే ఇన్దుకు సంబంధించి కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.

## పాలమూరులో డిఫెన్స్ ప్రాజెక్టు


**మహబూబ్ నగర్ :** మహబూబ్ నగర్ జిల్లాలో ప్రతిష్టాత్మక రక్షణ రంగ ప్రాజెక్ట్ ఏర్పాటు పై ఆశలు రేకెత్తుతున్నాయి. సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణి బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థను విస్తరణకు దేవరకద్ర మండలంలో అవకాశాలను పరిశీలిస్తున్నారు శాస్త్రవేత్తలు, అధికారులు. ఇందుకోసం ప్రభుత్వ తరపున అన్ని విధాల సహకరిస్తామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు.త్వరలోనే రాష్ట్రంలో మరో బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్... అక్కడ ఏర్పాటుకు స్థల పరిశీలనగడచిన కొన్నేళ్లుగా దేశ రక్షణ వ్యవస్థను బలోపేతంపై భారత్ దృష్టి సారించింది. ఈ క్రమంలోనే సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణి బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థను విస్తరించేందుకు ప్రణాళికలు వేస్తున్నారు. ఆపరేషన్ సింధూర్ తర్వాత బ్రహ్మోస్ క్షిపణుల ఉత్పత్తిని పెద్ద ఎత్తున పెంచాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే హైదరాబాద్ లోని బాలాపూర్ లో ఈ క్షిపణుల తయారీ యూనిట్ నెలకొల్పబడి ఉంది. దీన్ని విస్తరించాలనే ప్రణాళికలో భాగంగా స్థలాల కోసం అన్వేషణ సాగుతోంది. అయితే ఈ నెల 18న హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డితో బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థ ప్రతినిధులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లో బ్రహ్మోస్ ఏరోస్పేస్ విస్తరించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రతినిధులను కోరారు. డిఫెన్స్ కారిడార్ ను ఏర్పాటు చేసేందుకు హైదరాబాద్, బెంగళూరు ప్రాంతాలు అనుకూలమైనవన్నారు. ఇప్పటికే హైదరాబాద్ లో పలు డిఫెన్స్ సంస్థలున్న నేపథ్యంలో బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థను సైతం విస్తరించాలని కోరారు. ఇందుకోసం ప్రభుత్వ తరపున అన్ని విధాల సహకరిస్తామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు.అలా సమావేశం ముగిసి మూడు రోజులు గడవకు ముందే బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థ ప్రతినిధులు క్షేత్ర స్థాయిలో స్థల పరిశీలన చేపట్టారు. ఆఖీఆఒ జనరల్ ఆఫ్ బ్రహ్మోస్ డైరెక్టర్ డా, జైతీర్థ్ జోషి, ఆఖీఆఒ డైరెక్టర్ డా,జీ.ఏ శ్రీనివాస్ మూర్తి, బ్రహ్మోస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా, జీ. ఎ.ఎస్ సాంబశివప్రసాద్ మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలంలోని చౌదర్ పల్లి, బస్వాయిపల్లి గ్రామ శివారులోని భూముల పరిశీలించారు. వీరికి తోడుగా స్థానిక ఎమ్మెల్యే జీ మధుసూధన్ రెడ్డి సైతం భూముల పరిశీలనలో పాల్గొన్నారు. ఈ ప్రాంతంలో సుమారు 400 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్, అనుబంధ సంస్థలకు అనుకూలంగా ఉంటుందని భావించారు. ఔఊ 44, ఔఊ 167 కు మధ్యలో ఉన్న ప్రాంతం కావడంతో రవాణా సౌకర్యాలు అనుకూలంగా ఉన్నాయి. అయితే పూర్తి స్థాయి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని అధికారులు చెప్పారు.ఇక తాజా స్థల పరిశీలనతో హైదరాబాద్ ? బెంగళూరు డిఫెన్స్ కారిడార్ మళ్ళీ తెరపైకి వచ్చింది. ప్రస్తుతం స్థల పరిశీలన జరిగిన ప్రాంతంలో బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్ ఏర్పాటు జరిగితే డిఫెన్స్ కారిడార్ కు వేగంగా అడుగులు పడే అవకాశం ఉంది. మిస్సైల్ తయారీ యూనిట్ ఏర్పాటైతే ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. మిస్సైల్ కు అవసరమయ్యే విడిభాగాలు తయారీకి సంబంధిత ఓూఓఇ పరిశ్రమలు అవసరం ఉంటుంది. దీంతో ఇలాంటి వాటితో ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభించే ఆస్కారం ఉంది.ఇక బ్రహ్మోస్ క్షిపణిని భారత బ్రహ్మాస్త్రగా భావిస్తారు. ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన క్షిపణుల్లో బ్రహ్మోస్ ఒకటి. తక్కువ ఎత్తులో ఎగురుతూ శత్రువుల యాంటీ మిస్సైల్ సిస్టమ్ లకు దొరక్కుండా దూసుకుపోతాయి. బ్రహ్మోస్ క్షిపణుల్లో నాలుగు రకాలు భారత్ వద్ద ఉన్నాయి. ఉపరితలం నుంచి ఉపరితలం, ఆకాశం నుండి ఉపరితలం, సముద్రం నుండి ఉపరితలం, నీటి అడుగు నుంచి అంటే జలాంతర్గాముల నుంచి ఉపరితలానికి ప్రయోగించగలవి. ఈ బ్రహ్మోస్ క్షిపణులు ధ్వని వేగం కంటే 2.8 రెట్లు ఎక్కువ వేగంతో దూసుకుపోతాయి.

## విజయవంతంగా 'సే నో టూ డ్రగ్స్.. అండ్ ఎస్ టూఫ్ లైఫ్' సైక్లోథాన్





నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో హైదరాబాద్ విభాగం నిర్వహించిన సైక్లోథాన్ విజయవంతమైంది. జూన్ 26న అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో హైదరాబాద్ సైక్లోథాన్‌ను నిర్వహించింది. నార్కోటిక్ సెంట్రల్ బ్యూరో ఆధ్వర్యంలో జూన్ 21న సే నో టూ డ్రగ్స్ అండ్ ఎస్ టూఫ్ లైఫ్ అనే నినాదంతో ఈ సైక్లోథాన్‌ను చేపట్టింది. ఇందులో భాగంగా శనివారం ఉదయం నానక్ రామ్ గూడా స్టార్ ఆస్పత్రి నుంచి ఈ రైడ్ జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైక్లోథాన్‌తో పాటు పలువురు ముఖ్య అతిథులు పాల్గొన్నారు.

# టీవీలో తండేల్ మూవీ ప్రీమియర్ షో.. రాజు ఎప్పుడొస్తున్నాడంటే..!



నాగ్ చైతన్య కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచిన చిత్రం తండేల్. యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య, సాయి పల్లవి కలయి కలో వచ్చిన 'తండేల్'చిత్రాన్ని చందూ మొండేటి తెరకెక్కిం చగా, ఈ మూవీకి వచ్చిన ఆదరణ అంతా ఇంతా కాదు. ఈ చిత్రం రూ.106 కోట్లకు పైగా ప్రపంచ వ్యాప్తంగా గ్రాస్ వసూల్ చేసిందని తండేల్ నిర్మాతలు ప్రకటించారు. రూ.70 కోట్లతో ఈ చిత్రాన్ని బన్నీ వాసు నిర్మించారు. గీతా ఆర్ట్స్ అధినేత, టాలీవుడ్ అగ్ర నిర్మాత అల్లు అరవింద్ సమర్పించిన సంగతి తెలిసిందే. లవ్, యాక్షన్, దేశభక్తి మిళితమైన ఈ చిత్రం ఆడియెన్స్ నుంచి సూపర్బ్ రెస్పాన్స్ ను సొంతం చేసుకుంది. థియేటర్ల వద్ద 'తండేల్' మూవీ కలెక్షన్ల ప్రభంజనం సృష్టించగా, అటు ఓటీటీలోనూ మంచి రెస్పాన్స్ వచ్చింది. కాగా ఈ చిత్రం ఇప్పుడు బుల్లితెర ప్రేక్షకులను కూడా అలరించడానికి సిద్ధంగా ఉంది. జూన్ 29న, 2025న సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో టెలివిజన్ ప్రీమియర్ కి రెడీ అయింది. ఈ మేరకు సదరు సంస్థ అధికారికంగా ప్రకటిస్తూ తమ సోషల్ మీడియాలో పోస్టు చేసింది. ఈ క్రమంలో చైతన్య, సాయి పల్లవి జంట రెండు తెలుగు రాష్ట్రాల టీవీ ఛానళ్లలో సందడి చేయనున్నారు. ఆదివారం రోజు ఈ జంట ప్రేక్షకులకి మంచి వినోదం పంచనున్నారు. తండేల్ సినిమాలో మ్యూజిక్‌తో పాటు చైతన్య, సాయి పల్లవి నటనకు కూడా విమర్శకుల నుంచి ప్రశంసలు లభించాయి. మొత్తమ్మీద ఈ డీసెంట్ ఎమోషనల్ లవ్ డ్రామా, బలమైన ఎమోషన్స్ అండ్ ఫీల్ గుడ్ సీన్స్ తో సాగుతూ బాగా ఆకట్టుకుంది. డీసెంట్ టేకింగ్ సినిమా స్థాయిని పెంచాయి. దేవిశ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి స్వరాలు అందించారు. సంగీతం కూడా ఎంతగానో ఆకట్టుకుంది. తండేల్ సక్సెస్ తో ఫుల్ జోష్ లో ఉన్న చైతన్య తన తర్వాతి సినిమాను కార్తీక్ దండు దర్శకత్వంలో చేస్తున్న సంగతి తెలిసిందే. చైతూ కెరీర్లో 24(%చీజ%24)వ సినిమాగా తెరకెక్కుతున్న ఈ మూవీ థ్రిల్లర్ గా తెరకెక్కుతోంది. మీనాక్షి చౌదరి హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు వృష కర్మ అనే టైటిల్ ను పరిశీలిస్తున్నారు.





# ప్రేమలు బ్యూటీకి బర్త్‌డే విషెస్ తెలిపిన 'డ్యూడ్' టీమ్

ప్రేమలు సినిమాతో స్టార్ నటిగా గుర్తింపు తెచ్చుకుంది మల్లు బ్యూటీ మమితా బైజు. ఈ భామ ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతుంది. ఆమె ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం డ్యూడ్ ఈ సినిమాకు కీర్తిశ్వరన్ దర్శకత్వం వహిస్తుండగా.. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్నారు. 'లవ్ టుడే' 'డ్రాగన్' సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న ప్రదీప్ రంగనాథన్ ఈ సినిమాలో కథానాయకుడిగా నటిస్తున్నాడు. నేడు మమితా బైజు బర్త్‌డే కావడంతో ఆమెకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ.. కొత్త పోస్టర్‌ని పంచుకుంది. ఈ సినిమాలో మమితా కురల్ అనే పాత్రలో నటించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.

# తెలుగమ్మాయిలకు 20 శాతమే.. ఇంత కష్టం ఎక్కడా లేదు



టాలీవుడ్‌లో తెలుగమ్మాయిలకు అవకాశాలు చాలా తక్కువ అనే కంప్లైంట్ ఎప్పటి నుంచో ఉంది. ఇది ఇప్పటికీ కొనసాగుతుందని చెబుతోంది యంగ్ హీరోయిన్ అనన్య నాగళ్ల టాలీవుడ్‌లో తెలుగమ్మాయిలకు 20 శాతం మాత్రమే అవకాశాలు వస్తాయని..దాని కోసమే పదేళ్లు కొట్టుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తోంది. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఇండస్ట్రీలో తెలుగు అమ్మాయిల పరిస్థితి ఎలా ఉంటుందో వివరించింది. 'తెలుగు అమ్మాయిలను చూస్తే గర్వంగా అనిపిస్తుంది. ఇండియాలో ఏ లాంగ్వేజ్ అమ్మాయికి అయినా ఇంత కష్టం ఉండదేమో. తెలుగులో మన వాళ్లకు 20 శాతం మాత్రమే అవకాశం ఉంటుంది. వందలో 80 సినిమాలకు పరభాష హీరోయిన్లనే తీసుకుంటారు. అదే మలయాళం, తమిళ్ తో పాటు ఇతర భాషల్లో చూస్తే..అక్కడ లోకల్ అమ్మాయిలకే 80 శాతం అవకాశం ఇస్తారు. ఇలా ఎక్కడ చూసిన తెలుగు అమ్మాయిలకు 20 శాతం మాత్రమే చాన్స్ ఉంటుంది. ఇందులోనే తమ టాలెంట్‌ని నిరూపించుకోవాలి. చిన్నప్పటి నంచి సినిమాలు చూసి ఇష్టం పెంచుకొని, పెరెంట్స్ ఒప్పించి ఇండస్ట్రీలోకి వస్తే.. ఈ 20 శాతం కోసమే పదేళ్లు కొట్టుకోవాలి. మిగతావాళ్లకి లోకల్‌తో పాటు మన దగ్గర కూడా 80 శాతం అవకాశాలు ఉంటాయి. అందుకే నాకు తెలుగు అమ్మాయిలను చూస్తే గర్వంగా ఉంటుంది. వాళ్లు మానసికంగా చాలా స్ట్రాంగ్‌గా ఉంటారు' అని అనన్య చెప్పుకొచ్చింది. ఇక ఇదే ఇంటర్వ్యూలో పొట్టేల్ సినిమాకు గాను తనకు వచ్చిన స్పెషల్ జ్యూరీ గద్దర్ అవార్డు గురించి మాట్లాడుతూ.. ఇలాంటి అవార్డు తనకు వస్తుందని అసలు ఊహించలేదని చెప్పింది. 'అవార్డులు ప్రకటించిన రోజు నా మూడ్ బాగోలేదు. ఇంట్లో పడుకొని ఉన్నాను. లేవగానే.. పాజిటివ్ విషయం గురించి థింక్ చేస్తూ.. ఏదైనా అవార్డు వస్తే బాగుండు అనుకున్నాను. అయితే ఆ రోజు గద్దర్ అవార్డులు ప్రకటిస్తారనే విషయం కూడా నాకు తెలియదు. బెడ్ రూం నుంచి హాల్‌లోకి రాగానే.. టీవీలో గద్దర్ అవార్డుల ప్రకటన న్యూస్ చూస్తూ.. 'ఇంత మంచి సినిమాలు చేస్తున్నా..నాక్కుడా వస్తే బాగుండు' కదా అని అన్నయ్యతో చెబుతున్నా..అంతలోనే నాకు పొట్టేల్ మూవీ నిర్మాత ఫోన్ చేసి'మన సినిమాకు అవార్డు వచ్చింది' అని చెప్పగానే షాక్ అయ్యాను. ఆరేళ్ల కెరీర్‌లో మీడియాతో పాటు ఇండస్ట్రీలో చాలా మంది సపోర్ట్ చేశారు. అందుకే నేను ఇప్పుడు ఈ స్థాయిలో ఉన్నాను' అని అనన్య చెప్పుకొచ్చింది



# విజయ్ దేవరకొండపై అట్రాసిటీ కేసు!

టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండపై కేసు నమోదు అయింది. ఏప్రిల్ 26న జరిగిన రెట్రో సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్‌లో గిరిజనులను అవమానించలేలా మాట్లాడారంటూ విజయ్‌పై గిరిజన సంఘం నాయకుడు అశోఖ్ కుమార్ రాథోడ్ రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ల కింద విజయ్ దేవరకొండపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. హీరో వ్యాఖ్యలపై విచారణ జరిపుతున్నట్లు వారు వివరించారు. ఈ ఏడాది ఏప్రిల్ 26న హైదరాబాద్‌లో తమిళ హీరో సూర్య హీరోగా నటించిన రెట్రో సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ జరిగింది. ఈ ఈవెంట్‌కి విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా వెళ్లాడు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడి గురించి మాట్లాడుతూ.. ఇండియా పాకిస్తాన్‌పై దాడి చేయాల్సిన అవసరం లేదు.. అక్కడి ప్రజలకే విరక్తి వచ్చి పాక్ ప్రభుత్వంపై తిరగబడతారు. 500 ఏళ్ల క్రితం ట్రైబల్స్ కొట్టుకున్నట్లు.. బుద్ధి లేకుండా, కనీస కామన్ సెన్స్ లేకుండా ఇలాంటి పనులు చేస్తున్నారు. మనమంతా ఐకమత్యంగా ఉండాలి' అని విజయ్ అన్నారు. ఈ వ్యాఖ్యలు గిరిజనులను ఉగ్రవాదులతో పోల్చాయని, వారిని అవమానించాయని గిరిజన సంఘం నాయకుడు అశోక్‌కుమార్ రాథోడ్ రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేడయంతో విజయ్‌పై కేసు నమోదు చేశారు. ఈ వివాదంపై విజయ్ అప్పుడే స్పందించాడు. తాను ట్రైబ్స్ అనే పదం వాడిన మాట నిజమే కానీ.. దాని అర్థం గిరిజనులు కాదని చెప్పారు. 'వందల ఏళ్ల కిందట సమాజం, ప్రజలు గుంపులుగా వ్యవస్థీకృతమై ఉండేవాళ్లని నా ఉద్దేశం. అలాంటి సమయంలో రెండు వర్గాల మధ్య తరచూ ఘర్షణలు చోటు చేసుకునేవి. ఆ సెన్స్‌లోనే ట్రైబ్స్ అనే పదం వాడాను. అంతేకానీ, ఇప్పుడున్న షెడ్యూల్ ట్రైబ్‌ని ఉద్దేశించి నేను వ్యాఖ్యలు చేయలేదు. అయినా కూడా నా వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకొని హర్ట్ అయితే విచారం వ్యక్తం చేస్తున్నాను' అని విజయ్ అప్పుడే సోషల్ మీడియా వేదికగా వివరణ ఇచ్చాడు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,